

3 లో
నిబంధనలు కచ్చితంగా పాటించాలి

RNI : APTEL/2023/87662

# సింధూర దర్శిని

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి అక్షరం అవినీతి పై సమరం
WWW.SINDHURADARSINI.COM WWW.EPAPER.SINDHURADARSINI.COM

## విలేకరులు కావలెను

సింధూరదర్శిని జాతీయ తెలుగు దినపత్రికలో జిల్లాల వారీగా పనిచేయుటకు జిల్లా ఇన్చార్జీలు మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను. ఎలాంటి వేతనం ఇవ్వబడదు. యాడ్స్ పై ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాల కొరకు బయోడేటాతో క్రింది నంబర్‌ను సంప్రదించండి.

సెల్ నెంబర్ : 7 5 6 9 6 7 7 1 7 0

ప్రచురణ: తిరుపతి సంపుటి:3 సంచిక :199 సంపాదకులు: కలిచేటి వెంకయ్య మంగళవారం 16 జూన్ 2026 పేజీలు: 8 వెల:2

Circulated At :Tirupathi, Chittoor, Kadapa, SPSR Nellore, karnool, Prakasam, Hydrabad



# పశ్చిమాసియాలో శాంతికి మార్గం..

అమెరికా-ఇరాన్ ఒప్పందాన్ని స్వాగతించిన ప్రధాని మోదీ
అమెరికా, ఇరాన్ మధ్య కీలక ఒప్పందం కుదిరినట్టు ప్రకటన
పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తెర దించేందుకు అవగాహన
హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవనున్నట్టు ప్రకటించిన ట్రంప్
ఒప్పందాన్ని స్వాగతించిన ప్రధాని మోదీ..
శాంతి నెలకొనాలని ఆకాంక్ష

**సింధూరదర్శిని:**పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలకు తెరదించుతూ అమెరికా, ఇరాన్ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ ప్రాంతంలో వివాదానికి ముగింపు పలికేందుకు ఇరు దేశాల మధ్య అవగాహన కుదరడాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ ఒప్పందం అమలుతో పశ్చిమాసియాలో తిరిగి శాంతి, స్థిరత్వం నెలకొంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ ఇంధన మార్కెట్లను తీవ్రంగా కుదిపేసి, విస్తృత యుద్ధ భయాలకు కారణమైన ఈ వివాదం ముగింపు దిశగా సాగడం ఒక ముఖ్యమైన పరిణామం. అంతకుముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఒప్పందం పూర్తయినట్టు ప్రకటన చేశారు. చరిత్రాత్మక దౌత్య విజయంగా అభివర్ణిస్తూ, హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడానికి, అమెరికా నౌకాదళ దిగ్బంధనాన్ని ముగించడానికి ఈ ఒప్పందం వీలు కల్పిస్తుందని తెలిపారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌తో ఒప్పందం ఇప్పుడు పూర్తయింది. అందరికీ అభినందనలు! హర్మూజ్ జలసంధిని టోల్ లేకుండా తిరిగి తెరిచేందుకు నేను పూర్తి అధికారం ఇస్తున్నాను. అదే సమయంలో అమెరికా నౌకా దిగ్బంధనాన్ని మిగతా 2లో...

# పెట్టుబడులకు భారత్ స్వర్గధామం..

రాష్ట్ర అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం కావాలి: సీఎం చంద్రబాబు
సింగపూర్‌లో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు - భారత హై కమిషనర్ డాక్టర్ శిల్పక్ అంబులేతో భేటీ
ఏపీ అభివృద్ధిలో సింగపూర్‌ను కీలక భాగస్వామిని చేయాలన్న చంద్రబాబు
ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ల రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని సూచన
ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందన్న సీఎం
వెంచర్ కాపిటలిస్టులతో సమావేశమై, రాష్ట్రంలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలని విజ్ఞప్తి



**సింగపూర్:** ఏపీలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన సోమవారం సింగపూర్‌లోని భారత హై కమిషనర్ డాక్టర్ శిల్పక్ అంబులేతో సమావేశమయ్యారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో సింగపూర్ కీలక భాగస్వామి కావాలని,ఇక్కడి కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని చంద్రబాబు కోరారు. భారతదేశానికి, సింగపూర్‌కు మధ్య ఉన్న ఆర్థిక, వాణిజ్య సంబంధాలను ఈ సందర్భంగా హై కమిషనర్ అంబులే ముఖ్యమంత్రికి వివరించారు. ఈ భేటీలో చంద్రబాబు మాట్లాడుతూ ఫుడ్‌ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, క్వాంటం మిగతా 2లో...

## దేశ ఆర్థిక వ్యవస్థ బాగానే ఉంది.. కానీ..


మంత్రి నిర్మలా సీతారామన్
భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు సంతృప్తికరంగానే ఉందని తెలిపిన నిర్మలా సీతారామన్
వృద్ధిని తేలిగ్గా తీసుకోవద్దని, నిరంతర సంస్కరణలు అవసరమని స్పష్టీకరణ
ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది రుతుపవనాలు బలహీనంగా ఉండే అవకాశం ఉందని హెచ్చరిక



**న్యూఢిల్లీ:** భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు సంతృప్తికరంగానే ఉందని, అయితే ఈ వృద్ధిని తేలిగ్గా తీసుకోవద్దని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దీర్ఘకాలికంగా వృద్ధిని కొనసాగించాలంటే నిరంతర ఆవిష్కరణలు, సంస్కరణలు, వ్యవస్థల బలోపేతం చాలా అవసరమని ఆమె స్పష్టం చేశారు. ఇవాళ జరిగిన 'మైండ్‌మైన్ సమ్మిట్ 2026'లో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. "మన దేశం ఆర్థికంగా బాగానే రాణిస్తోందని నాకు తెలుసు. కానీ, మన పనితీరును మనం నిరంతరం జాగ్రత్తగా విశ్లేషించుకోవాలి. ఇంకా ఎక్కడ మెరుగుపరుచుకోవాలో గుర్తించాలి" అని అన్నారు. కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే సరిపోదని, స్థిరమైన, సమ్మిళిత అభివృద్ధి కోసం బలమైన సంస్థలు, సమర్థవంతమైన విధానాలు, పటిష్ఠమైన మద్దతు వ్యవస్థలు ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. భారత్ వంటి పెద్ద, సంక్లిష్ట ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని మిగతా 2లో...

## మాయమైపోయిన రుతుపవనాలు

దేశవ్యాప్తంగా 64 శాతం లోటు వర్షపాతం
53.7 మి.మీ.కి బదులు 19.2 మి.మీ. కురిసిన వర్షం
ఉపగ్రహ చిత్రాల్లో బలహీన రుతుపవనాలు
మధ్య, దక్షిణ భారతంలో వర్షాల కొరత
ఎగువ వాతావరణ గాలుల ప్రభావమే కారణం
వారాంతంలో పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉందన్న ఐఎండీ



**అమరావతి, సింధూరదర్శిని:**
జూన్ మొదట్లో దూసుకొచ్చిన నైరుతి రుతుపవనాలు ఒక్కసారిగా నెమ్మదించాయి. కొన్ని రోజుల క్రితం వరకు కురిసిన వర్షాలు ఇప్పుడు చాలా ప్రాంతాల్లో కనిపించకపోవడంతో రైతులు, వాతావరణ నిపుణుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. తాజా ఉపగ్రహ చిత్రాలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. సాధారణంగా ఈ సమయంలో దేశంలోని చాలా ప్రాంతాల్లో మేఘావృతమై ఉండాలి. కానీ ఆ పరిస్థితి కనిపించడం లేదు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) గణాంకాల ప్రకారం జూన్ 4 నుంచి జూన్ 15 వరకు దేశంలో 53.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా కేవలం 19.2 మిల్లీమీటర్లే కురిసింది. దీంతో మిగతా 2లో...



## మిన్నంటిన మంత్రి నారాయణ జన్మదిన వేడుకలు

వివరాలు 4 లో



## బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించాలి

వివరాలు 4 లో

# ఢిల్లీ మెడలు వంచుతామంటారు..

## ఇక్కడికొచ్చి సైలెంట్ అవుతారు: పవన్ చురకలు

ఢిల్లీ వేదికగా 'జనసేన ప్రస్థానం' ప్రత్యేక సమావేశం - అధికారం కోసం పార్టీ పెట్టలేదని పవన్ కల్యాణ్ స్పష్టీకరణ
దేశ సమగ్రతే జనసేన ప్రధాన లక్ష్యమని వెల్లడి - తెలంగాణ ఏర్పాటును తాను వ్యతిరేకించలేదన్న జనసేనాని
విభజన జరిగిన తీరుపైనే తన ఆవేదన అని వ్యాఖ్య

**హైదరాబాద్, సింధూరదర్శిని:**
జనసేన పార్టీ ఢిల్లీ వేదికగా 'జనసేన ప్రస్థానం-జాతీయ సమగ్రత కోసం' అనే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, అధికారం కోసం తాను పార్టీ పెట్టలేదని, దేశ సమగ్రతను కాపాడటమే జనసేన ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు. పార్టీ స్థాపించి 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ పన్నెండేళ్లలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేశామని పవన్ గుర్తుచేశారు. కొన్ని పార్టీలు కేవలం తమ మనుగడ కోసం దేశ సమగ్రతను పణంగా పెడుతున్నాయని ఆరోపించారు. దేశ స్ఫూర్తిని ప్రతి తరం ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ఏర్పాటుపై మిగతా 2లో...



## మెట్రో విస్తరణను కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారు

-సీఎం రేవంత్ రెడ్డి
-కిషన్‌రెడ్డి, అశ్వినీ వైష్ణవ్‌పై రేవంత్ విమర్శలు
-ఐఆర్‌ఎఫ్‌సీ రుణం నిలిపేశారన్న వాదన
-ఎన్‌ఓసీ ఇస్తే చాలన్న సీఎం
-బీజేపీ, బీఆర్‌ఎస్‌పై ఘాటు వ్యాఖ్యలు
-హైదరాబాద్‌పై కేంద్రం వివక్ష చూపుతోందని ఆరోపణ



**హైదరాబాద్, సింధూరదర్శిని:**
హైదరాబాద్ విస్తరణను అడ్డుకుంటుందని కేందమంత్రి జి. కిషన్ రెడ్డేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మెట్రో టేకోవర్ కావాల్సిన ఐఆర్‌ఎఫ్‌సీ రుణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున అంతా సిద్ధం చేసుకున్నట్లు వెల్లడించారు. కానీ, కిషన్‌రెడ్డి తన సహచర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలిసి కుట్ర పన్నారని ఆరోపించారు. రుణం మంజూర్ కాకుండా అడ్డుకున్నారని మిగతా 2లో...

## పశ్చిమాసియాలో శాంతికి మార్గం..

**(మొదటిపేజీ తరువాయి)**

తక్షణమే తొలగించాలని ఆదేశిస్తున్నాను. ప్రపంచ నౌకలారా, మీ ఇంజిన్లు ప్రారంభించండి” అని ట్రంప్ తన ‘ట్రూత్ సోషల్’ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ ఒప్పందంపై ప్రధాని మోదీ ‘ఎక్స్’ వేదికగా స్పందించారు. “ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆర్థిక అంతరాయానికి, అనేక దేశాల్లో ప్రాణనష్టానికి కారణమైన పశ్చిమాసియా వివాదానికి ముగింపు పలికేందుకు అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన అవగాహనను నేను స్వాగతిస్తున్నాను. ఈ ఒప్పందం అమలుతో ఆ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం పునరుద్ధరించడంతో పాటు నౌకాయాన స్వేచ్ఛ, వాణిజ్యం సజావుగా సాగుతాయని భారత్ ఆశిస్తోంది. మిగిలిన అంశాలపై కూడా చర్చలు జరిగి, సుస్థిరమైన తుది ఒప్పందం కుదురుతుందని ఎదురుచూస్తున్నాం” అని పేర్కొన్నారు. మరో పోస్టులో ట్రంప్ ఈ ఒప్పందాన్ని చారిత్రక విజయంగా అభివర్ణించారు. “ఈ గొప్ప ఒప్పందం మొత్తం ప్రాంతానికి శాంతి, భద్రతను తెస్తుంది. గతంలో ఎందరో అధ్యక్షులు ఇరాన్‌తో శాంతి నెలకొల్పేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఈ ప్రాంత నాయకులు, నిజమైన శాంతిని సాధించడంలో సహాయపడగల అధ్యక్షుడిని మొదటిసారి కనుగొన్నారు” అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందంపై శుక్రవారం అధికారికంగా సంతకాలు జరుగుతాయని, జలమార్గంలోని మైన్‌లను తొలగించే ప్రక్రియతో పాటే జలసంధిని తిరిగి తెరుస్తారని ట్రంప్ తెలిపారు. అయితే, ఈ ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలను ట్రంప్ వెల్లడించలేదు. వైట్ హౌస్ నుంచి కూడా అధికారికంగా ఎలాంటి పత్రాలు విడుదల కాలేదు. ఇరాన్ అణు కార్యక్రమం, అమెరికా విధించిన ఆంక్షల వంటి దీర్ఘకాలిక సమస్యలపై ట్రంప్ తన పోస్టులలో ఎలాంటి ప్రస్తావన చేయకపోవడం గమనార్హం. ప్రస్తుతానికి మాత్రం హోర్ముజ్ జలసంధి ద్వారా వాణిజ్య నౌకల స్వేచ్ఛాయుత రవాణాను పునరుద్ధరించడమే ఈ ఒప్పందం తక్షణ లక్ష్యంగా కనిపిస్తోంది.

## దేశ ఆర్థిక వ్యవస్థ బాగానే ఉంది.. కానీ..

**(మొదటిపేజీ తరువాయి)**

నిలబెట్టుకోవాలంటే సామర్థ్యాలను బలోపేతం చేయడం, సామర్థ్యాన్ని మెరుగుపరచడం, అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా చూడటం కోసం నిరంతరం కృషి చేయాలని ఆమె సూచించారు. “పురోగతి దానంతట అదే వస్తుందని భావించకూడదు. వృద్ధి వేగాన్ని కొనసాగించడానికి నిరంతర కృషి, ఆవిష్కరణలు, సంస్కరణలు తప్పనిసరి” అని ఆమె పేర్కొన్నారు. అనేక రంగాలు బలంగా రాణిస్తున్నప్పటికీ, ముఖ్యంగా సంక్లిష్టమైన, మధ్యంతర ఉత్పత్తులు, సేవలకు సంబంధించిన కొన్ని రంగాలకు విధానపరమైన మద్దతు ఇంకా అవసరమని ఆమె అంగీకరించారు. దీర్ఘకాలంగా ఉన్న సవాళ్లను నిర్మాణాత్మక సంస్కరణలు, మెరుగైన అమలు లేదా కొత్త విధానాల ద్వారా ఎలా పరిష్కరించవచ్చో విధానకర్తలు నిరంతరం పరిశీలించాలని అన్నారు.

## ఢిల్లీ మెడలు వంచుతామంటారు.. ఇక్కడికొచ్చి సైలెంట్ అవుతారు

**(మొదటిపేజీ తరువాయి)**

తన వైఖరిని మరోసారి స్పష్టం చేశారు. తాను తెలంగాణ ఏర్పాటును ఎన్నడూ వ్యతిరేకించలేదని, కాంగ్రెస్ పార్టీ ఏపీని విభజించిన తీరుపైనే ఆనాడు ఆవేదన వ్యక్తం చేశానని వివరించారు. విభజన జరిగిన తీరు రెండు రాష్ట్రాల మధ్య అసంతృప్తిని, అశాంతిని మిగిల్చిందని, ఆస్తుల పంపకాల వంటి సమస్యలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని పవన్ వ్యాఖ్యానించారు. “ఢిల్లీకి వచ్చి మెడలు వంచుతామని మాట్లాడే నాయకులు ఇక్కడికి రాగానే మౌనంగా ఉండిపోతారు” అని ఆయన అన్నారు. దేశ రక్షణకు, భద్రతకు ఢిల్లీ ప్రధాన కేంద్రమని, భారత రాజ్యాంగం పుట్టిన చోటు కాబట్టే జాతీయ సమగ్రతపై మాట్లాడేందుకు ఈ వేదికను ఎంచుకున్నట్లు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## మెట్రో విస్తరణను కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారు

**(మొదటిపేజీ తరువాయి)**

పేర్కొన్నారు. జపాన్ నుంచి నిధులు కూడా వచ్చాయని రేవంత్ తెలిపారు. కానీ, వాటిని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఇవ్వడం లేదని ఆరోపించారు. రాజకీయంగా నష్టం జరుగుతుందనే కుట్ర పన్నుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసే మెట్రో విస్తరణను అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ విషయాలపై కేంద్రాన్ని అడిగితే.. కింద సమస్యలు ఉన్నాయని తెలిపినట్లు వెల్లడించారు. మెట్రో విస్తరణకు రూ.40 వేల కోట్లు కావాలని, అంతా మేమే భరిస్తాం, కేవలం ఎన్‌ఓసీ ఇవ్వండి కేంద్రం భాగస్వామ్యం లేకుండా నిర్మిస్తామన్నాం. సమస్యలపై చర్చిద్దామంటే కిషన్‌రెడ్డి సమయం ఇవ్వట్లేదని రేవంత్ అన్నారు. ఆయనపై ఎలాంటి కోపం లేదని తెలిపారు. కేవలం ఆయన నుంచి సహకారం మాత్రమే కోరుకుంటున్నానన్నారు. అహ్మదాబాద్ మెట్రోకు అనుమతి, నిధులు ఇచ్చారని, విశాఖ మెట్రో నిర్మాణానికి కూడా అనుమతులు ఇచ్చారని గుర్తు చేశారు. కానీ, హైదరాబాద్ మెట్రోకు నిధులతో పాటు అనుమతులూ లేవని విమర్శించారు. అక్కడే వివక్ష ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోందని ఆరోపించారు. కేసీఆర్‌కు కిషన్ రెడ్డి లొంగిపోయారని రేవంత్ ఆరోపించారు. ఆయనకు అంత తెలివిలేదంటూ ఘాటు విమర్శలు చేశారు. కేటీఆర్ చెప్పినట్లు నడుచుకుంటున్నారని పేర్కొన్నారు. ఆయన డైరెక్షన్‌లోనే కిషన్‌రెడ్డి వెళ్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మెట్రో నిర్మాణాన్ని ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్మించలేదన్నారు. ఇప్పుడు దాన్ని సరిచేసుకుంటామంటే వివిధ రకాలుగా అడ్డు తగులుతున్నారని ఆరోపించారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

గూడూరు( సింధూర దర్శిని) 15 జూన్ నెల్లూరు జిల్లా ; గూడూరు టౌన్ ఆరో వార్డ్ అరుంధతి వాడ మున్సిపల్ హైస్కూల్లో నెల్లూరు వెన్నిలా హాస్పిటల్ సహకారం తో నెల్లూరు జిల్లా కార్యదర్శి హ్యూమన్ రైట్స్ చిలకల మేరయ్య ,యునైటెడ్ ఫోరం విద్యార్థుల విభాగం స్టేట్ ప్రెసిడెంట్ ఉద్దాల మణికుమార్ టిడిపి ఆరో వార్డు ఇంచార్జ్ కొంచెం మల్లికార్జున ఆరో వార్డ్ ప్రధాన కార్యదర్శి కంటిపల్లి శ్రీనివాసులు , స్కూల్ హెచ్ఎం ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు విద్యాసామగ్రిని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్స్ విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు.



# పెట్టుబడులకు భారత్ స్వర్గధామం..

**(మొదటిపేజీ తరువాయి)**

టెక్నాలజీ వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. షిప్ బిల్డింగ్, సివిల్ ఏవియేషన్‌లో ఎంఆర్‌ఓ (మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్హాల్) కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు కూడా రాష్ట్రం అనుకూలంగా ఉందని వివరించారు. ఏపీలో 20 లక్షల ఎకరాల్లో రైతులు ప్రకృతి సేద్యం చేస్తున్నారని, ప్రపంచ స్థాయి నాణ్యతతో హార్టికల్చర్ ఉత్పత్తులను పండిస్తున్నారని, వీటి ఎగుమతులకు మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. సింగపూర్ టెక్నాలజీ రంగ అవసరాలు తీర్చగల నైపుణ్యం ఏపీ యువతకు ఉందని, రోబోటిక్స్, మెడికల్ డివైసెస్ రంగాల్లో సహకారం అందించాలని కోరారు.

**ప్రధాని మోదీ నాయకత్వంలో దూసుకెళ్తున్న భారత్**

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడిందని చంద్రబాబు ప్రశంసించారు. పెట్టుబడులతోనే సంపద సృష్టి, ఉద్యోగ కల్పన సాధ్యమని, భారతదేశాన్ని నెంబర్ 1 చేయాలనే లక్ష్యంతో ప్రధాని పనిచేస్తున్నారని కొనియాడారు. ఒకప్పుడు ‘హిందూ గ్రోత్ రేట్’ అంటూ 1-2 శాతం వృద్ధిని హేళన చేసేవారని, కానీ ఇప్పుడు ప్రధాని మోదీ విధానాలతో పరిస్థితి పూర్తిగా మారిందని అన్నారు. ఆయన చొరవతోనే కియా, ఆర్సెలార్ మిట్టల్, గూగుల్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలు ఏపీకి వచ్చాయని గుర్తుచేశారు. అనంతరం సింగపూర్‌లోని స్టార్టప్ వెంచర్ కాపిటలిస్టులతో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, హై కమిషనర్ శిల్పక్ అంబులే కూడా పాల్గొన్నారు. భారత్ ఇప్పుడు నిద్రపోతున్న దేశం కాదని, సంస్కరణలతో దూసుకుపోతున్న అతిపెద్ద ఆర్థిక శక్తి అని చంద్రబాబు స్పష్టం చేశారు. ‘వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్’ విధానంతో తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని, భూ సమీకరణ ద్వారా అమరావతి వంటి ప్రాజెక్టులు నిర్మిస్తున్నామని తెలిపారు. వెంచర్ కాపిటలిస్టులు రాష్ట్రంలోని స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టి, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హై కమిషనర్ శిల్పక్ అంబులే మాట్లాడుతూ.. గ్రీన్ ఎనర్జీ, సెమీ కండక్టర్ల రంగాల్లో సింగపూర్ ముందుందని, భారత్‌లోని రాష్ట్రాలతో కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఉందని తెలిపారు. ఏపీలో పెట్టుబడులకు అవసరమైన పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

# మాయమైపోయిన రుతుపవనాలు

**(మొదటిపేజీ తరువాయి)**

దేశవ్యాప్తంగా వర్షపాతం లోటు 64 శాతానికి చేరింది. మధ్య భారత్, దక్షిణాది రాష్ట్రాలు, తూర్పు భారతంలోని విస్తార ప్రాంతాల్లో సాధారణం కంటే చాలా తక్కువ వర్షాలు నమోదయ్యాయి.

**ఉపగ్రహ చిత్రాల్లో స్పష్టమైన మార్పు**

జూన్ 15న ఇన్‌శాట్-3డీఎస్ ఉపగ్రహం పంపిన చిత్రాల్లో కూడా రుతుపవనాల బలహీనత స్పష్టంగా కనిపించింది. సాధారణంగా చురుగ్గా ఉన్న నైరుతి రుతుపవనాల సమయంలో మధ్య భారత్, ద్వీపకల్ప ప్రాంతాలు దట్టమైన మేఘాలతో కనిపిస్తాయి. ప్రస్తుతం మాత్రం ఆ ప్రాంతాల్లో మేఘాల కదలికలు చాలా తక్కువగా ఉన్నాయి.

హిమాలయ ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, ఇండో-గ్యాంగెటిక్ మైదానాలకు ఉత్తరాన ఉన్న ప్రాంతాల్లో మాత్రమే మేఘాలు కమ్మేసిన సూచనలు కనిపిస్తున్నాయి. అరేబియా సముద్రం నుంచి వచ్చే రుతుపవనాల శాఖ కూడా బలహీనంగా ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు.

**అసలు సమస్య ఎక్కడుంది?**

సముద్రాల్లో తేమ లేకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడలేదని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అసలు కారణం భూమికి చాలా ఎత్తులో ఉన్న వాతావరణ పొరల్లో చోటుచేసుకున్న మార్పులేనని వివరిస్తున్నారు. సాధారణంగా రుతుపవనాల కాలంలో తూర్పు దిశగా వీచే గాలులు మేఘాల ఏర్పాటుకు, ఉరుములు-మెరుపులతో కూడిన వర్షాలకు అనుకూల పరిస్థితులు కల్పిస్తాయి. అయితే ఈ ఏడాది పశ్చిమ దిశగా వీచే జెట్ స్ట్రీమ్ గాలులు సాధారణం కంటే దక్షిణం వైపు జరగడంతో రుతుపవనాల వ్యవస్థపై ప్రభావం పడింది. దీంతో మేఘాల ఏర్పాటుకు అవసరమైన వాతావరణ పరిస్థితులు బలహీనపడ్డాయి.

**రానున్న రోజుల్లో**

వాతావరణ నమూనాలను పరిశీలిస్తే ఈ పరిస్థితి శాశ్వతం కాదని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితిని ‘మాన్సూన్ పాజ్’గా అభివర్ణిస్తున్నారు. అంటే రుతుపవనాలు పూర్తిగా వెనక్కి వెళ్లిపోలేదు. తాత్కాలికంగా వాటి ప్రభావం తగ్గింది.

ఈ వారం చివరి నాటికి ఎగువ వాతావరణంలో గాలుల తీరు మారే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అలా జరిగితే రుతుపవనాలు మళ్లీ చురుగ్గా మారి దేశంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు పెరిగే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

# విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు ఉచిత ఉపకరణాలు పంపిణీ

**జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు**



తిరుపతి (సింధూర దర్శిని) 15 జూన్ తిరుపతి జిల్లా ; ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు అవసరమైన సహాయక ఉపకరణాలను అందించడం ద్వారా వారి సామర్థ్యాలను పెంపొందించి సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకునేలా చేయడం ప్రభుత్వ లక్ష్యమని తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక పట్టణంలోని బైరాగి పట్టెడ ఎంజీఎం మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో సమగ్ర శిక్ష, తిరుపతి జిల్లా ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లల పట్ల జాలి చూపడం కంటే వారిలోని ప్రతిభ, సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకునేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. మూడు నుండి 18 సంవత్సరాల లోపు ప్రత్యేక అవసరాలు గల పిల్లలందరూ భవిత కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే 2025-26 విద్యా సంవత్సరంలో 2,056 మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు వివిధ రకాల భత్యాలను సమగ్ర శిక్ష ద్వారా అందించినట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ మాట్లాడుతూ.. అలింకో సంస్థ సహకారంతో రూ.45 లక్షల విలువైన వివిధ రకాల ఉపకరణాలను 499 మంది విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ పరికరాలను సద్వినియోగం చేసుకొని తమ అభ్యాసన సామర్థ్యాలను మరింత మెరుగుపరుచుకోవాలన్నారు. సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల సంక్షేమం కోసం లక్షలాది రూపాయలు వెచ్చిస్తూ ఉచిత ఉపకరణాలను అందించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రతి సంవత్సరం సుమారు రూ.65 లక్షల వ్యయంతో వివిధ రకాల భత్యాలను అందిస్తున్నట్లు తెలిపారు.

**పంపిణీ చేసిన ఉపకరణాలు**

బ్యాటరీ ఆపరేటెడ్ మోటరైజ్డ్ ట్రైసైకిల్ - 1
హియరింగ్ ఎయిడ్స్ - 236
సీపీ వీల్‌చైర్ విత్ కమోడ్ - 11
క్రచ్ ఎల్బో (లార్జ్) - 32, క్రచ్ ఎల్బో (స్మాల్) - 4
రోలేటర్ (అడల్ట్) - 45 , రోలేటర్ (చైల్డ్) - 27
వీల్‌చైర్ (మీడియం) - 47, వీల్‌చైర్ (అడల్ట్) - 65
వీల్‌చైర్ (మమత) - 20
ట్రై వీలర్ సైకిల్ (కన్వెన్షనల్ సింగిల్) - 11
బ్రెయిల్ కిట్స్ - 3
టీఎల్ఎమ్ కిట్స్ (4 విభాగాలు) -- 272

ఈ కార్యక్రమంలో విద్యాశాఖ, సమగ్ర శిక్ష అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


# విజయోత్సవ కార్యక్రమాలను విజయవంతానికి రకాల చర్యలు

**జిల్లా అధికారులు ఈ పి టి ఎఫ్ డాక్యుమెంట్లు అప్లోడ్ మరియు పి.జి ఆర్ఎస్ అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**



నెల్లూరు( సింధూర దర్శిని) 15 జూన్ నెల్లూరు జిల్లా ; కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వచ్చిన అర్జీలను కలెక్టర్ హిమాన్షు శుక్లా ,జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్‌కుమార్, తెలుగుగంగ ప్రత్యేక అధికారులు కేశవర్ధనరెడ్డి, వంశి కృష్ణా, మెప్మా పి.డి.కిరణ్ కుమార్, ఐటిడిఏ పిఓ శ్రీనివాసరావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నాగ శేఖర్ తదితరులు అర్జీ దారుల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హిమాన్షుశుక్లా మాట్లాడుతూ మంగళవారం స్థానిక కస్తూరిబా గార్డెన్స్‌లో రెండు సంవత్సరాల ప్రభుత్వ పాలనపై జరిగే కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు విజయవంతం అయ్యేలా తమకు కేటాయించిన విధులను జాగరూకతతో నిర్వహించి కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతిబింబించేలా ఆయా శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. సదరు కార్యక్రమానికి సుమారు 5 వేల మంది దాకా హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా అధికారులు ఆయా శాఖలకు సంబంధించి పి జి ఆర్ ఎస్ ద్వారా వచ్చిన అర్జీలను పరిష్కారం అయ్యేలా చూడాలని సదరు విషయాలను సంబంధిత అర్జీదారులకు తెలియజేయాలని ఆయన సూచించారు. అధికారులు ఈ పి టి ఎస్ మరియు పిజిఆర్ఎస్‌లో అర్జీలను త్వరితగతిన పరిష్కరింపచేయాలన్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు అవసరమైన మౌలిక వసతులతో పాటు ప్రత్యేక క్యూ లైన్ ను ఏర్పాటు చేయడంతో పాటు చలువ పందిళ్లను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఉచిత భోజన సదుపాయాన్ని అందించారు. రెవిన్యూ సంబంధిత విషయాలను పరిష్కరించే విధంగా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు ప్రాథమిక వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది.

# రాష్ట్రం సంక్షేమం అభివృద్ధి దిశగా పయనిస్తోంది



**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**
**ప్రజలతో మమేకమైన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

నెల్లూరు( సింధూరదర్శిని) 15 జూన్ నెల్లూరు జిల్లా; సంక్షేమం అభివృద్ధి చేస్తామని చెప్పి అధికారంలో వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ దిశగా పయనిస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాలెం మండలం పెనుబల్లిలోని బీసీ కాలనీ, చెల్లాయ పాళెంలో సోమవారం సాయంత్రం కోవూరు శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రజలతో మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుబల్లి గ్రామంలో మహిళలు, వృద్ధులు తో కలిసి రచ్చబండ వద్ద ఎమ్మెల్యే మమేకమయ్యారు. ప్రజల వద్ద అర్జీలు స్వీకరించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం బీసీల ప్రభుత్వం మని ,బీసీలకు ఎప్పుడు కూడా మన ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.గత ఐదేళ్ల పెనుబల్లి గ్రామంలో అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు.పెనుబల్లి కీ సిసి రోడ్లు 30 లక్షల రూపాయలతో చేశామని,కాలువలు 50 లక్షలు రూపాయలతో చేసామన్నారు.ఇంకా చేయాల్సిన అభివృద్ధిపనులు వీలున్నంత త్వరలో పూర్తి చేస్తామన్నారు. ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఎంతో ఆర్థిక చేయూతనిస్తోందన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఉచిత బస్సు ప్రయాణంతో చాలా లబ్ధిచేకూరుతుందని ఎమ్మెల్యే కి వివరించారు.బీసీ కులవృత్తులకు పూర్వవైభవం తేవడమే ధ్యేయంగా వెయ్యి కోట్ల బడ్జెట్‌తో 'ఆదరణ 3.0'ని మన మంత్రి సవిత ఆధ్వర్యంలో తీసుకువచ్చామన్నారు.బీసీలను కూలీలుగా కాదు, వ్యాపారవేత్తలుగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కల్లుగీత కార్మికులు, కమ్మరులు, కుమ్మరులు, వడ్రంగులు, వడ్డెరలు, గొర్రెల కాపరులు, నాయీ బ్రాహ్మణులు, రజకులు, చేనేత కార్మికులు, టైలర్లు, ఎలక్ట్రీషియన్లు... ఇలా అన్ని సంప్రదాయ వృత్తుల వారికి ఆధునిక పనిముట్లు, శిక్షణ, మార్కెటింగ్ సపోర్ట్ అందిస్తున్నామన్నారు. 2026-27 బడ్జెట్‌లో బీసీల సంక్షేమం కోసం ఏకంగా 51 వేల కోట్లు కేటాయించామన్నారు...ఇది రాష్ట్ర బడ్జెట్ చరిత్రలోనే బీసీలకు ఇచ్చిన అత్యున్నత ప్రాధాన్యత అన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలోనే వేట నిషేధ భృతి కోసం 505 కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఘనత మన ప్రభుత్వానిదన్నారు. ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడి మరణిస్తే ఇచ్చే ఇన్సూరెన్స్‌ని 10 లక్షలకు పెంచామన్నారు. చేనేత కార్మికులకు అండగా ఉంటూ ఒక్కో మగ్గానికి 200 యూనిట్లు, మరమగ్గాలకు 500యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 814 బీసీ హాస్టళ్లలో 17కోట్లతో సురక్షితమైన ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నామ న్నారు. హాస్టళ్ళు, రెసిడెన్షియల్ స్కూళ్ల మౌలిక వసతుల కోసం 60 కోట్లు కేటాయించామన్నారు.ప్రతి నియోజక వర్గానికి ఒక బిసి రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేసే ప్రతిపాదన పరిశీలనలో ఉందన్నారు. యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీల మేరకు, బీసీలపై ఎక్కడా వివక్ష జరగకూడదని, వారికి పూర్తి రక్షణ కల్పించేందుకు 'బీసీ రక్షణ చట్టం' తీసుకు రావడానికి మంత్రి సవిత ఆధ్వర్యంలో వేగంగా అడు గులు పడుతున్నాయన్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి కేటాయిస్తున్న నిధుల శాతం చాలా ఎక్కువన్నారు. రెండేళ్లలో దళితులకు 59 వేల 422 కోట్లు కేటాయించామని రాష్ట్రంలో 29 హాస్టల్స్ నిర్మాణానికి 100 కోట్లు కేటాయించామన్నారు.ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు లాంటి దేశంలోనే అత్యున్నత పోటీపరీక్షల్లో రాణించేలా ఉచిత కోచింగ్ అందిస్తున్నామ న్నారు. ఎస్సీ,ఎస్టీ డ్వాక్రా మహిళలు చిన్న వ్యాపారాలు, సూక్ష్మ పరిశ్రమలు స్థాపించుకోవడానికి 30వేల నుంచి 5లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు. మండలంలోని చెల్లాయ పాళెంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్టీ ఉద్యోగికి ఎమ్మెల్యే రూ.50 లను ఆసుపత్రి ఖర్చులు అందజేశారు. అలాగే టిడిపి నాయకుడు భరత్ కుటుంబసభ్యులతో కలసి ఎమ్మెల్యే బోజనం చేశారు.కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

# చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తాం



**జిల్లా అడిషనల్ ఎస్పి. సౌజన్య**

నెల్లూరు( సింధూర దర్శిని) 15 జూన్ నెల్లూరు జిల్లా ; ప్రజా సమస్యలను సత్వరంగా పరిష్కరించడంతో పాటు, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా విచారించి న్యాయం చేయాలని జిల్లా అడిషనల్ ఎస్పి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా వినతులు పునరావృతం కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సోమవారం జిల్లా ఇంచార్జి ఎస్పి వి. హర్ష వర్ధన్ రాజు ఆదేశాలు మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మరియు ఇతర అధికారుల సమక్షంలో నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి 132 ఫిర్యాదులు స్వీకరించారు.ప్రజా ఫిర్యాదుల పట్ల ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదు. ప్రజలతో మర్యాదపూర్వకంగా, జవాబుదారీతనంతో వ్యవహరించాలి. ప్రతి పిటిషన్‌ను సమగ్రంగా విచారించి త్వరితగతిన పరిష్కరించాలి. బాధితులకు చట్టపరమైన న్యాయం అందేలా చర్యలు చేపట్టాలి అని ఈ సందర్భంగా జూమ్ విసీ ద్వారా పోలీస్ అధికారులకు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పి మాట్లాడుతూ, వచ్చిన ప్రతి ఫిర్యాదు పై చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్.పి. సౌజన్యతో పాటు, సీఐ సుబ్బారావు , సీఐ భక్తవత్సల రెడ్డి, SB 2. శ్రీనివాసులురెడ్డి పీజీఆర్ఎస్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి: సి.ఐ.టీ.యు డిమాండ్




గూడూరు( సింధూర దర్శిని) 15 జూన్ నెల్లూరు జిల్లా ; భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని, సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గూడూరు పట్టణం లోని లేబర్ కార్యాలయం ఎదుట భవన నిర్మాణ కార్మిక సంఘం సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో గెలిచి రెండు సంవత్సరములు కాలం పూర్తి కావస్తున్నా,సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడంలేదని,కార్మికుల కంటి తుడుపు కోసం నాలుగు పథకాలు అమలు చేసి,చేతులు దులుపు కుశీదని, వెల్ఫేర్ బోర్డులో కార్మికులకు, ఇవ్వవలసిన డబ్బులు ఇప్పటికీ 18 లక్షల కోట్ల రూపాయలు ఖజానాలో ములుగుతూ ఉందని, ఖజానా నుండి ఒక్క రూపాయి కూడా తీసి కార్మికులకు ఖర్చు చేసిన పాపాన పోలేదని, ప్రమాదాలు జరిగి మరణించిన వారు, వికలాంగులుగా మారిన వారు, కార్మికుల కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉన్న వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని, వెంటనే బిల్డింగ్ వర్కర్స్ అందరికీ చట్ట ప్రకారంగా రావలసిన సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇచ్చి ఈ మాట తమ ఉమ్మడి పార్టీల "మేనిఫెస్టోలో "భద్రంగా పొందుపరిచారని,అయినప్పటికీ ఇప్పటివరకు సంక్షేమ పథకాలు గురించి ఊసేలేదులని, భవన నిర్మాణ సంఘ కార్మికులు పలుసార్లు సంక్షేమ పథకాలు ఇవ్వమని అడిగినా వాటి గురించి పట్టించుకునే నాథుడే లేరని,మరొక పక్క పరుగు రాష్ట్రాలైన తమిళనాడు,కర్ణాటక, తెలంగాణ,కేరళ రాష్ట్రాలలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అన్నింటిని అమలు చేస్తున్నారని, మరియు అదనంగా కొత్త పథకాలు కూడా ప్రారంభించడం జరిగింది. గతంలో భవన నిర్మాణ కార్మికుల సెప్టెంబర్ నెల ముందు ప్రమాదంలో మరణించిన వారికి ఐదు లక్షల ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికులకు అనారోగ్యం అంగవైకల్యం చెందిన కార్మికులకి రెండు లక్షల ఇవ్వాలని, గతంలో అమలు చేసిన ప్రమాద మరణానికి ఇచ్చే ఆర్థిక సహాయం 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, కార్మికుల పిల్లలకు స్కాలర్ షిప్ లు ఇవ్వాలి,వాటితో పాటు సహజ మరణానికి మట్టి ఖర్చులు కుమార్తె పెళ్లి, కానుక ప్రసూతి ఖర్చులు ఇవ్వాలని,60 సంవత్సరాల నిండిన భవన నిర్మాణ కార్మికులకు 6 వేలు రూపాయలు పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం లేబర్ కార్యాలయం సీనియర్ సహాయకులు ఈ.లక్ష్మీప్రసన్నకు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం గౌరవాధ్యక్షులు పుట్టా శంకరయ్య, కార్యదర్శి ఎస్.డి.రఫీ,కమిటి సభ్యులు గండికోట మధు,పి.రాజు,బి.లక్ష్మయ్య, డి.సుధాకర్,డి.మునిరెడ్డి,ఎస్.డి.హాసిన్, పీ.శ్రీనివాసులు నాయకులు జోగి శివకుమార్,బి.వి.రమణయ్య,ఎంబేటి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలి

**కమిషనర్ వై ఓ. నందన్**

నెల్లూరు( సింధూర దర్శిని) 15 జూన్ నెల్లూరు జిల్లా ;; రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ దేవరకొండ సుజాత అశోక్, కమిషనర్ వై.ఓ నందన్ లు పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ ప్రజలనుంచి అందుకున్న ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటికి సంబంధించిన విభాగాల అధికారుల ద్వారా శాశ్వత పరిష్కారం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విభాగాల వారీగా టిడ్కో హౌసింగ్ 03, టౌన్ ప్లానింగ్ 10, రెవెన్యూ 01, ఇంజనీరింగ్ 05, ఆప్కాస్ 01, అకౌంట్ సెక్షన్ 02, పబ్లిక్ హెల్త్ 01, అడ్మినిస్ట్రేషన్ 01, మొత్తం 24 వినతులను మేయర్ స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలకసంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రహంతు జానీ, ఈ.ఈ లు శేషగిరిరావు, అనిల్ కుమార్, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ దినేష్, టౌన్ ప్లానింగ్ విభాగం ఏసీపీ లు వేణు, సతీష్ ఉద్యాన శాఖ అధికారి నరసింహారావు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమతించిన మేరకే లేఅవుట్ నిర్మాణం జరగాలి

**అధికారులను ఆదేశించిన కమిషనర్ నందన్**



నెల్లూరు (సింధూరదర్శిని) 15 జూన్ నెల్లూరు జిల్లా; నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక అల్లీపురం లోని అంజనా లే అవుట్, 4వ మైలు కొత్త కాలువ ప్రాంతాలలో నూతనంగా నిర్మిస్తున్న లే అవుట్ లను టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ తో కలిసి సోమవారం పరిశీలించారు. లేఅవుట్‌ల నిర్మాణానికి అవసరమైన అనుమతులు, ప్లాను తదితర పత్రాలను కమిషనర్ తనిఖీ చేసి లే అవుట్ నిర్వాహకులకు వివిధ సూచనలు జారీ చేశారు. లేఅవుట్‌లలో నూతనంగా నిర్మిస్తున్న ప్రహారీ, రోడ్లు, డ్రైన్ కాలువలు, విద్యుత్ విధి దీపాలు, ఇతర మౌలిక వసతులను కమిషనర్ తనిఖీ చేశారు. అనుమతించిన మేరకు మాత్రమే లేఔట్ నిర్మాణం జరిగేలా పర్యవేక్షించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ రఘునాథరావు, వార్డుసచివాలయప్లానింగ్ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రవేట్ స్కూళ్ళను నియంత్రించాలి



గూడూరు ( సింధూరదర్శిని ) 15 జూన్ నెల్లూరు జిల్లా ; గూడూరు డివిజన్ లోని ప్రవేటు స్కూల్స్ నిబంధనలు పాటించకుండా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ,తక్షణమే వారి పై చర్యలు తీసుకుని నియంత్రించాలని పి.డి.యస్.యూ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం నిరసన తెలియచేసి ,ఆర్డీవో కి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తకాలు, యూనిఫాం పేరుతో విచ్చలవిడిగా కార్పోరేట్ వ్యాపార సంస్థలుగా నేడు ఈ ప్రవేట్ స్కూళ్ళు తయారైయ్యాయని తెలిపారు. అంతేకాకుండా ఈ ప్రవేటు స్కూళ్ళ నందు అధిక ఫీజులు చేస్తున్న ప్రైవేట్ స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం సునీల్. గూడూరు ఇన్‌ఛార్జ్ బాబురావు, సభ్యులు సంతోష్ పాల్గొన్నారు.

# నిబంధనలు కచ్చితంగా పాటించాలి

**పోలీస్ అధికారులు, ఆర్టీవో అధికారులు స్పెషల్ డ్రైవ్**



గూడూరు( సింధూర దర్శిని) 15 జూన్ నెల్లూరు జిల్లా ; గూడూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో పోలీసు మరియు ఆర్టీవో అధికారులు సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని పలు ఆటోలకు చలాన్లను విధించారు. ఈ కార్యక్రమంలో ఒకటవ పట్టణ సీఐ శేఖర్ బాబు, ఎస్సై శిరీష, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శాంతి మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలతో నాకాబంది

## లాడ్జి చెకింగ్ నిర్వహించిన నెల్లూరు పోలీసులు



నెల్లూరు ( సింధూర దర్శిని ) 15 జూన్ నెల్లూరు జిల్లా; జిల్లా ఇంచార్జి ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ సౌజన్య పర్యవేక్షణలో, 14.06.2026 తేదీన రాత్రి 08.00 గంటల నుండి 10.00 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నాకాబంది మరియు లాడ్జి చెకింగ్ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మొత్తం 263 మంది అధికారులు మరియు సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలు జిల్లాలోని ప్రధాన కూడళ్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, అనుమానితుల నివాసాలు, వాణిజ్య సముదాయాలు, జాతీయ రహదారులు, జిల్లా ప్రవేశ మరియు నిష్క్రమణ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టాయి. ఈ తనిఖీలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు నిర్వహించి, ఓపెన్ డ్రింకింగ్ కేసులు - 42 , డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు -- 31, మోటారు వాహన చట్టం (వీఎ ాాఖ్) కింద కేసులు -430 ,నమోదు చేయడంతో పాటు, మొత్తం రూ. 1,71,500/- జరిమానాలు విధించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి ఎస్పీ రౌడీ షీటర్లు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా కొనసాగించాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో పట్టణ ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడం, రాత్రి సమయాల్లో రోడ్ల పై ప్రశాంత వాతావరణం నెలకొల్పడం లక్ష్యంగా పోలీసులు సమగ్ర చర్యలు చేపడుతున్నారు. అదేవిధంగా, నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు, చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలను మరింత తీవ్రతరం చేయడంతో పాటు, రాత్రి వేళల్లో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే రౌడీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఖ్రైమ్ ప్రోన్ ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల సహాయంతో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, ఓపెన్ డ్రింకింగ్, పేకాట, గంజాయి వినియోగం మరియు అక్రమ వ్యాపారాలు, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్, దొంగతనాలు, రహదారి ప్రమాదాలు తదితర అసాంఘిక కార్యకలాపాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, రౌడీయిజం లేదా అనుమానాస్పద కదలికల గురించి సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు, డయల్-100/112కు లేదా జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 9392903143కు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సహకారంతోనే నేర నియంత్రణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని తెలిపారు.

# బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించాలి

## ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

## బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక విడుదల చేసిన ఎమ్మెల్యే



గూడూరు( సింధూర దర్శిని) 15 జూన్ నెల్లూరు జిల్లా; గూడూరు పట్టణంలోని రాజా వీధిలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో, జూన్ 24 తేదీ నుంచి జులై 4వ తేదీ వరకు జరగబోయే,28వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం శాసనసభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశం సునీల్ కుమార్ నివాసంలో వారి చేతుల మీదగా బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రిక, విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ దేవస్థానం, చైర్మన్ మరియు ధర్మకర్త మండలి సభ్యులు ఆధ్వర్యంలో స్వామివారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా జరిపించవలసిందిగా దేవస్థానంలో జరిగే కార్యక్రమాలు దగ్గరుండి పర్యవేక్షించవలసిందిగా చైర్మన్ మరియు ధర్మకర్త మండలి సభ్యులకు తెలియ జేశారు. ఈ సందర్భంగా చైర్మన్, మరియు ధర్మకర్త మండలి సభ్యులు మాట్లాడుతూ దేవస్థానంలో జరిగే బ్రహ్మోత్సవాలకు శాసనసభ్యులని ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగిందని చెప్పారు,ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కంటి రామ్మోహన్‌రావు, కార్యనిర్వహణాధికారి రవికృష్ణ,ధర్మకర్త మండలి సభ్యులు, పేపళ్ల అమరయ్య నాయుడు , మంగళపూర్ గోపాల్ ,పర్వతాల నాగేంద్ర, కొమ్మా రవీంద్రబాబు, ఓబిలి బాబు,సాయి కృష్ణ, మునికోటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



# కేంద్ర పథకాలు ప్రతి పేదవారికీ అందడమే లక్ష్యం

## ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి - కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృతస్థాయి అవగాహన కల్పించండి

## దిశ సమీక్షలో అధికారులకు కీలక ఆదేశాలిచ్చిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి




నెల్లూరు (సింధూర దర్శిని) 15 జూన్ నెల్లూరు జిల్లా; కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి అభివృద్ధి మరియు సంక్షేమ పథకం జిల్లాలోని ప్రతి పేదవారికి చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని నెల్లూరుపార్లమెంటు సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ చైర్మెన్ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నెల్లూరులోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా అబివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వెంకటగిరి శాసన సభ్యులు కురుగుండ్ల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా జిల్లా పరిషత్ చైర్మెన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ శ్రీమతి దేవరకొండ సుజాత తో కలసి జిల్లాలో అమలవుతున్న వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రగతిపై ఎంపీ శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు ఇప్పటికే ఆలస్యమైనందున వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీ రైల్వే సీనియర్ డివిజన్ ఇంజనీర్‌కు సూచించారు. నెల్లూరు రైల్వే స్టేషన్ కాంట్రాక్టర్ ఆలస్యంగా పనులు చేసినందున వారిపై తగు చర్యలు తీసుకుని.. రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు ఇటీవలే మొదలు పెట్టామని 2027 మార్చికి పూర్తి చేస్తామని ఈ సందర్భంగా సీనియర్ డివిజనల్ ఇంజనీర్ ఎంపీ కి వివరించారు. బిట్రగుంట రైల్వే కి సంబంధించి ఖాళీగా ఉన్న భూమి సద్వినియోగపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్ భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ద్వారా జిల్లాకు మంజూరైన పది అభివృద్ధి పనుల్లో ప్రగతిగురించిఅధికారులతో ఆరా తీశారు ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం, ఊటుకూరు గ్రామాల్లో రోడ్డు అభివృద్ధికి సంబంధించి 49 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని ఈపనికిసంబంధించిన పరిపాలనాపరమైన అనుమతులకు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు. నెల్లూరు నగరంలోని బుజబుజ నెల్లూరు, గొలగమూడి జంక్షన్ దగ్గర జాతీయ రహదారిపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు అక్టోబర్ కల్లా పూర్తి చేయాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి ఎంపీ అధికారులకు సూచించారు. నగరంలోని చింతారెడ్డి పాలెం జంక్షన్ వద్ద మంజూరైన అండర్ పాస్ నిర్మాణంత్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. జిల్లాలో టిడ్కో భవన సముదాయాల లో నూరు శాతం లబ్ధిదారులు గృహప్రవేశం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వికసిత్ భారత్ ప్రధాన మంత్రి అజీవిక మిషన్ (గ్రామీణ్) పథకం ద్వారా ఎక్కువ మందికిలబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. జూలై ఒకటో తేదీ నుంచి అమలులోకి వస్తున్నందున ఈలోపుగా జలధార జల హారతి పనులు పూర్తి చేయాలని ఎంపీ అధికారులకు సూచించారు. కొత్త చట్టం ప్రకారం పని దినాలు 125 రోజులు పెంచుతున్నారని అలాగే రోజువారి పొందే వేతనం రూ. 248 నుండి రూ. 307 పొందేలాగా వారిని ప్రోత్సహించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం జలజీవన్ మిషన్ పథకాన్ని 2028 చివర వరకు పొడిగించిన నందున జిల్లాలో జల జీవన్ వన్ మిషన్ కింద మిగిలి ఉన్న పనులను పూర్తి చేయాలని కోరారు. జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పనులుపూర్తి చేసిన సందర్భంలో నిధులు వచ్చిన వెంటనే పనిచేసిన వారికి చెల్లింపులు పూర్తిచేయాలని కోరారు. ఈ సందర్భంగా తొలుత గత సమావేశ చర్య నివేదికను సీఈవో శ్రీధర్‌రెడ్డి, సంబంధితశాఖ అధికారులు వివరించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో ఎన్నో పథకాలు ఉన్నాయని, వాటిని వంద శాతం ఉపయోగించుకుంటే నిధులకు కొరత ఉండదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి స్టడీ చేయాలని, క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి జిల్లాలో వీటిని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. నెల్లూరు జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడమే మన అందరి లక్ష్యం కావాలని ఆయన స్పష్టం చేశారు. అడిగిన సమస్యలపై అధికారులు సానుకూలంగా స్పందిస్తూ, నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరిస్తామని చెప్పడంపై ఎంపీ హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మిన్నంటిన మంత్రి నారాయణ జన్మదిన వేడుకలు

## నగర వ్యాప్తంగా కూటమి శ్రేణుల సంబరాలు - వినూత్నంగా మంత్రి నారాయణ బర్త్‌డే

## డ్రోన్‌తో పాలాభిషేకం, 69 కేజీల భారీ కేక్ కటింగ్

## ఆలయంలో అల్లుడు రవితేజ ప్రత్యేక పూజలు - డివిజన్లలో మంత్రి సతీమణి రమాదేవి సేవా కార్యక్రమాలు



నెల్లూరు( సింధూర దర్శిని) 15 జూన్ నెల్లూరు జిల్లా; రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ 69 వ జన్మదిన వేడుకలు నెల్లూరు సిటీ నియోజకవర్గంలో తెలుగుతమ్ముళ్ల సంబరాల మధ్య అత్యంత ఘనంగా జరిగాయి. చింతారెడ్డిపాలెంలోని నారాయణ మెడికల్ కాలేజ్ ప్రాంగణంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంత్రి అల్లుడు గంటా రవితేజ, కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో 101 టెంకాయలు కొట్టి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆ తర్వాత జిల్లాటీడీపీ కార్యాలయంలో పార్టీ నేతలు బాలాజీ, జమీర్, తిరుమల నాయుడు ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను వినూత్నంగా నిర్వహించారు. మంత్రి నారాయణ చిత్రపటానికి డ్రోన్ ద్వారా పాలాభిషేకం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేడుకలకు ముఖ్య అతిదులుగా వచ్చిన మంత్రి సతీమణి పొంగూరు రమాదేవి,అల్లుడు గంటా రవితేజ పార్టీ ముఖ్య నేతలు,కుటుంబ సభ్యులతో కలిసి నాయకులు ఏర్పాటు చేసిన 69 కేజీల భారీ కేక్‌ను కట్ చేశారు. నగరవ్యాప్తంగా భారీగా బాణాసంచా కాలుస్తూ కూటమి కార్యకర్తలు మిన్నంటేలా సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, మేయర్ సుజాతా అశోక్,రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్,నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్,నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు తదితర నేతలు పాల్గొని మంత్రి సేవాగుణాన్ని కొనియాడారు. కేవలం నెల్లూరులోనే కాకుండా అమెరికా, లండన్, జర్మనీ, సింగపూర్‌లలో సైతం మంత్రి జన్మదిన వేడుకలను అభిమానులు నిర్వహించారు. అనంతరం మంత్రి సతీమణి పొంగూరు రమాదేవి నగరంలోని పలు డివిజన్లలో విస్తృతంగా పర్యటించారు. 44వ డివిజన్ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ అశోక్ ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమాల్లో, 45వ డివిజన్ విజయ మహల్ గేట్ వద్ద పోకల రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో, 46వ డివిజన్ జనసేన నేత గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో ట్రంక్ రోడ్డులోని పెట్రోల్ బంక్ వద్ద జరిగిన కేక్ కటింగ్, సేవా కార్యక్రమాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కటింగ్ చేశారు. రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో కాన్సర్ హాస్పిటల్ లో నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 15వ డివిజన్‌లో పెంచల్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన మంత్రి జన్మదినవేడుకల్లో పాల్గొన్నారు. 54 వ డివిజన్ జనార్దన్ రెడ్డి కాలనీలో నారాయణ నేత్రజ్యోతి,దంతసురక్ష మెడికల్ క్యాంపు వద్ద జహీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్నారు. 52 వ డివిజన్ రంగనాయకుల పేటలో ఇక్బాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. లీలా మహల్ సెంటర్, మూలాపేట సెంటర్,పెద్దబజారు సెంటర్‌లలో స్థానిక నాయకులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పొంగూరు రమాదేవి మాట్లాడుతూ మంత్రి నారాయణ ప్రస్తుతం సింగపూర్ పర్యటనలో ఉన్నప్పటికీ,ఆయన జన్మదిన సందర్భంగా కూటమినాయకులు, కార్యకర్తలు ప్రతి డివిజన్‌లో సేవా కార్యక్రమాలు నిర్వహిం చటం చాలా సంతోషంగా ఉందన్నారు. నారాయణ సార్ ఎల్లప్పుడూ ప్రజాసేవకే మొదటి ప్రాధాన్యత ఇచ్చే జనం మనిషి అని, అత్యధిక మెజారిటీ ఇచ్చిన సిటీ వాసుల రుణం తీర్చుకునేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కార్యకర్తల సంక్షేమం కోసం ఏడాదికి 10కోట్లు వెచ్చిస్తూ సిటీ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారని వివరించారు. మంత్రి అల్లుడు గంటా రవితేజ మాట్లాడుతూ అభివృద్ధే అజెండాగా ముందుకు సాగుతున్న మంత్రి నారాయణ తన సేవాతత్పరతతో పేదల హృదయాల్లో పదిలమైన స్థానం సంపాదించుకున్నారని, సిటీవాసులకు తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటా యని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ,మాజీ జడ్పిటిసి విజేతా రెడ్డి,జిల్లా మార్కెటింగ్ కమిటీ మెంబర్ గుణుకుల విజయలక్ష్మి,కాపు భవన్ కమిటీ మెంబర్ సూరిశెట్టిగాయత్రి, రామాలయం చైర్మన్ శ్రీనివాసులు, కొనికా రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా వున్నా కార్పొరేట్, ప్రయివేట్ స్కూల్స్ దోపిడీ పై డిఈఓ నిర్లక్ష్యం

### ఏ.ఐ.బి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు జగన్ రాథోడ్

కడప సింధూరదర్శిని:కడప జిల్లా వ్యాప్తంగా వున్నా కార్పొరేట్, ప్రయివేట్ స్కూల్స్ దోపిడీ డిఈఓ షంసుద్దీన్ నిర్లక్ష్యం చేస్తున్నారని, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని AIBSU రాష్ట్ర అధ్యక్షులు జగన్ రాథోడ్ కోరారు. సోమవారం కడప కలెక్టరేట్ లో పీజీఆర్ ఎస్ ఫిర్యాదు చేశారు. డిఆర్ఓ మల్లిఖార్జునుడికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్బంగా జగన్ మాట్లాడుతూ జిల్లాలోని కార్పొరేట్, ప్రయివేట్ స్కూల్స్ ప్రభుత్వం ఆదేశాలను పాటించకుండా అధిక ఫీజులు, అనుమతులు లేకుండా పుస్తకాలు, యూనిఫామ్ అమ్మకాలు, స్కూల్స్ లోనే హాస్టల్ నిర్వహణ చేస్తున్న కూడా డిఈఓ నిర్లక్ష్యం నిర్లక్ష్యంగా వున్నారన్నారు. 2026–27 విద్యా సం. మొదలు అయినా వెంటనే జిల్లా వ్యాప్తంగా వున్నా ప్రయివేట్, కార్పొరేట్ స్కూల్స్ విద్యను సామాజిక భాద్యతతో కాకుండా, వ్యాపారంగా మార్చారన్నారు . ప్రభుత్వ నిబంధనలు ఉల్లాంఘిస్తూ నర్సరీ నుండి పదవ తరగతి వరకు ఒక్కో విద్యార్థి నుండి సరాసరి 1 లక్ష రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. దానికి మించి పుస్తకాలు, యూనిఫామ్ అమ్మకూడదు అని ప్రభుత్వ నిభందన ఉన్న కూడా ఏ మాత్రం పాటించకుండా కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నారన్నారు. ఇక విద్యార్థులను జైల్లాలో వేసినట్లుగా వున్నా స్కూల్స్ లల్లోనే హాస్టల్స్ ప్రభుత్వం అనుమతి లేదు అయినా కూడా నిర్వహిస్తున్నారన్నారు. ఇంత జరుగుతున్న డిఈఓ గారు మేతక వైఖరి ప్రదర్శిస్తున్నారన్నారు. వెంటనే దీని పైన విచారణ కమిటీ వేసి డిఈఓ పైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సహకరించాలి



అద్దంకి సింధూరదర్శిని:
ప్రభుత్వ ఆదేశాల మేరకు అద్దంకి పురపాలక సంఘం పరిధిలో జూన్ 15 నుంచి జులై 14 వరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం బలిజపాలెంలో ప్రారంభించిన కమిషనర్ తొలి దశలో ఐదుగురు ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసి, వాటిలో నమోదు చేయాల్సిన వివరాలపై అవగాహన కల్పించారు.

**బీఎల్ఓలకు అవసరమైన వివరాలు అందించాలి**

పట్టణ పరిధిలోని ఓటర్లందరూ ఈ నెలరోజుల పాటు కొనసాగే ఎస్ఐఆర్ కార్యక్రమానికి సహకరించాలని కమిషనర్ కోరారు. బీఎల్ఓలు ఇంటింటికీ వచ్చినప్పుడు వారు అడిగే సమాచారం, అవసరమైన ధ్రువపత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే ప్రతి ఓటరు రెండు పాస్‌పోర్టు సైజు రంగు ఫోటోలను అందుబాటులో ఉంచి బీఎల్ఓలకు అందజేయాలని తెలిపారు. ఓటర్లందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటును ధ్రువీకరించుకోవాలని ప్రెస్‌నోట్‌లో కోరారు.

## ఈబీఎస్‌బీ-1 క్యాంప్‌కు బాపట్ల మహిళా కళాశాల ఎన్‌సీసీ కేడెట్ ఎంపిక



బాపట్ల సింధూరదర్శిని: బాపట్ల మహిళా కళాశాలకు చెందిన ఎన్‌సీసీ కేడెట్ బి. భవ్య శ్రీ ప్రతిష్ఠాత్మక ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ – 1క్యాంప్‌కు ఎంపికయ్యారు. ఈ శిబిరం జూన్ 24 నుంచి జూలై 5 వరకు గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో జరగనుంది. 10(ఎ) గర్ల్స్ బెటాలియన్, గుంటూరు గ్రూప్ నుంచి ఎంపికైన 10 మంది కేడెట్లలో భవ్య శ్రీ ఒకరిగా నిలిచారు. ఎన్‌సీసీ కార్యక్రమాల్లో ఆమె చూపిన ప్రతిభ, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాల ఆధారంగా ఈ అవకాశం లభించింది. ఆంధ్రప్రదేశ్–తెలంగాణ, ఉత్తరప్రదేశ్ డైరెక్టరేట్లకు చెందిన కేడెట్లు పాల్గొనే ఈ శిబిరం జాతీయ సమైక్యత, సాంస్కృతిక మార్పిడి, నాయకత్వ నైపుణ్యాల పెంపొందనకు దోహదపడనుంది. భవ్య శ్రీ ఎంపికపై కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు, ఎన్‌సీసీ అధికారి నవభాను, వైస్ ప్రిన్సిపాల్ హారిత, అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. క్యాంప్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చి కళాశాలకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# పారిశుధ్యం, సుందరీకరణ పనులను పరిశీలించిన కమిషనర్ హాసిని



బాపట్ల సింధూరదర్శిని:
బాపట్ల పురపాలక సంఘ పరిధిలో కమిషనర్ హాసిని ఈరోజు ఉదయం పలు వార్డుల్లో పర్యటించి పారిశుధ్య, సుందరీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జీబీసీ రోడ్డు ప్రధాన రహదారి డివైడర్లను తనిఖీ చేసిన కమిషనర్ మొక్కల మధ్య పెరిగిన కలుపు మొక్కల తొలగింపును పరిశీలించారు. రహదారి డివైడర్ల సుందరీకరణను మరింత మెరుగుపరుస్తూ మొక్కలను క్రమం తప్పకుండా సంరక్షించాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ SSR కృష్ణా రెడ్డికి సూచించారు. అనంతరం వివేకానంద కాలనీలోని మునిసిపల్ పార్కును సందర్శించి పార్కు నిర్వహణ, పరిశుభ్రత మరియు పరిరక్షణ చర్యలను సమీక్షించారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే విధంగా పార్కును ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. తదుపరి భీమవారిపాలెం ప్రాంతంలో కొనసాగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించిన కమిషనర్, చెత్త సేకరణ, వీధుల పరిశుభ్రత తదితర పనులను ప్రతిరోజూ సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. పట్టణంలో పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించేందుకు కృషి చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్ చేవూరి కరుణ ను ఆదేశించారు.

# పుస్తకాల పేరుతో దోపిడీ చేస్తున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,వీరపోగు రవి



కడప, సింధూరదర్శిని:
కడప నగరంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న నారాయణ విద్యాసంస్థలు పుస్తకాల పేరుతో ఉచ్చరివిడిగా వేల రూపాయలకు అమ్ముతుండగా సోమవారం అడ్డుకున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జాల సుమంత్, వీరపోగు రవి. అనంతరం పాఠశాల వద్ద ధర్నా నిర్వహించి అనంతరం మండల విద్యాశాఖ అధికారిని రప్పించి పాఠశాల పుస్తకాల గదిని సీజ్ చేయించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల్లో పాఠ్యపుస్తకాలు అమ్మకూడదని ఉత్తర్వులు జారీ చేసిన అధికారమనే మదంతో చదువును అడ్డుపెట్టుకొని పుస్తకాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేల, లక్షల రూపాయలు వసూలు చేస్తూ నారాయణ విద్యా సంస్థలు వ్యాపారం చేసుకోవడం జరుగుతుందని వారన్నారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా కూడా చైతన్య మరియు నారాయణ విద్యాసంస్థలు ఎలాంటి సదుపాయాలు లేకున్నా మా వద్ద అన్ని సదుపాయాలు ఉన్నాయని తల్లిదండ్రులను బురిడీ కొట్టించి ఒక్కొక్క విద్యార్థికి వేల,లక్షల రూపాయలు వసూలు చేయడం దుర్మార్గమని వారన్నారు. ఇవన్నీ కూడా తెలిసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మరియు జిల్లా విద్యాశాఖ అధికారులు విద్యాసంస్థలకు అమ్ముడుపోయే విధంగా వ్యవహరించడం సరికాదని వారు అన్నారు. ఈ విధంగానే ఉంటే రాబోవు రోజులలో పేద, మధ్యతరగతి,బడుగు బలహీన వర్గాల నుండి వచ్చేటువంటి విద్యార్థులు చదువుకు దూరం అయ్యే అవకాశం ఉందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్రణ తేవాలని అలాగే ఫీజుల పేరుతో పీడించే నారాయణ, చైతన్య మరియు ప్రైవేట్ విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని గుర్తింపు లేని విద్యాసంస్థలను కూడా రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. చివరగా కడప నగరంలో చేసిన ధర్నాకి విద్యాశాఖ అధికారులు స్పందించి పుస్తకాలను అమ్మడం ఆపాలని. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అభినయ్, నగర నాయకులు సుశాంత్, సంపత్, అరవింద్, సుబ్బు, ప్రశాంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో దోపిడీ యత్నం.. ఘటనాస్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ



బాపట్ల సింధూరదర్శిని: బాపట్ల–అప్పికట్ల రైల్వే స్టేషన్ల మధ్య సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలులో జరిగిన చోరీ యత్నం ఘటనాస్థలాన్ని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ సోమవారం ఉదయం పరిశీలించారు. ట్రైన్ నిలిచిన ప్రదేశం, దుండగులు పొలాల గుండా పరారైన మార్గాలను పరిశీలించి, భౌతిక సాక్ష్యాలను సేకరిస్తున్న నిపుణుల బృందానికి పలు సూచనలు చేశారు. ఆదివారం అర్ధరాత్రి 1.10 గంటల సమయంలో చెన్నై నుంచి విజయవాడ వెళ్తున్న సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లోని ఎా3, ఎా6 బోగీల్లో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు చైన్ లాగి రైలును నిలిపివేసి దోపిడీకి యత్నించినట్లు ఎస్పీ తెలిపారు. రైలులో విధుల్లో ఉన్న ఎస్కార్ట్ సిబ్బంది, రైల్వే సిబ్బంది అప్రమత్తంగా స్పందించి వెంటనే అప్పికట్ల స్టేషన్ మాస్టర్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న జిల్లా ఏఆర్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని దోపిడీకి పాల్పడుతున్న దుండగులను చెదరగొట్టేందుకు 9 రౌండ్ల కాల్పులు జరిపారు. దీంతో దుండగులు అక్కడి నుంచి పారిపోయినట్లు ఎస్పీ వెల్లడించారు. దోపిడీ యత్నంలో ఏడుగురికి పైగా వ్యక్తులు పాల్గొన్నట్లు ప్రాథమికంగా గుర్తించిన పోలీసులు, వారి ఆచూకీ కోసం 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.

సమీప గ్రామాలు, రైల్వే ట్రాక్ పరిసరాలు, అనుమానిత ప్రాంతాల్లో విస్తృత గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఒక అనుమానితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. నిందితులను త్వరలోనే గుర్తించి అరెస్టు చేస్తామని, దర్యాప్తు వేగవంతంగా కొనసాగుతోందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

## ఫిన్లాండ్ పర్యటనకు బండి పరిమళ జ్యోతి ఎంపిక

### అంతర్జాతీయ శిక్షణకు అరుదైన అవకాశం



బద్వేల్ సింధూరదర్శిని: రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన టీచర్లకు అంతర్జాతీయ శిక్షణ ఇచ్చే లక్ష్యంలో భాగంగా కాశి నాయన మండలంలోని జడ్పీహెచ్ఎస్ రెడ్డి కొట్టాల పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుని బండి పరిమళ జ్యోతిని ఫిన్లాండ్ పర్యటనకు ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో అమరావతిలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమంలో పరిమళ పాల్గొన్నారు. మూడు దశల్లో అంతర్జాతీయ స్థాయి శిక్షణ ఇవ్వనున్నట్లు సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు శిక్షణ శిబిరంలో తెలిపారు.వెళ్లేందుకు ఎంపిక చేసిన టీచర్లకు విజయవాడలో శుక్రవారం ఇంటర్నే షనల్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. మొదటి దశలో విజయ వాడలో తూర్పు విశ్వవిద్యాలయం సాంకేతిక నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నారు.రెండోదశలో ఆగస్టు 17 నుంచి 26 వరకు టీచర్లు ఫిన్లాండ్ లోని తుర్కు, రౌమా నగరాల్లో పర్యటించి అక్కడి బోధన విద్యా విధానాలను వీరు పరిశీలిస్తారు. మూడో దశలో పాఠశాలల్లో అమలు చేసే ప్రాజెక్టుల కోసం యూనివర్సిటీ ఆఫ్ తుర్కు ప్రొఫెసర్లు ఆన్లైన్లో పర్యవేక్షిస్తూ టీచర్లకు మార్గదర్శనం చేస్తారని ఎస్పీడీ వెల్లడించారు. తనకు ఈ అవకాశం కల్పించిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కి పరిమళ జ్యోతి ధన్య వాదములు తెలిపారు. అలాగే కడప జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్ ఎంఈఓ మహమ్మద్ షఫీ నిర్మల అందించిన ప్రోత్సాహం వల్లనే ఇక్కడికి రాగలిగానని సంతోషం వ్యక్తం చేశారు ఈ శిక్షణా లక్ష్యాలను నూరు శాతం సాధించే దిశగా కృషి చేస్తానని పరిమళ జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సాల్ట్ కోఆర్డినేటర్ వి. సతీష్ రెడ్డి, ఎస్సీఈఆర్టీ, సమగ్ర శిక్ష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 55 అర్జీలు స్వీకరించిన జిల్లా ఎస్పీ



బాపట్ల సింధూరదర్శిని:
ప్రజల సమస్యలను చట్టపరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కారవేదిక" కార్యక్రమంలో ఆయన అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 55 మంది అర్జీదారులు కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, భూ వివా దాలు, ఆర్థిక మోసాలు తదితర సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి అర్జీదారుతో ముఖాముఖి మాట్లాడిన ఎస్పీ, వారి సమస్యలను తెలుసు కుని వినతిపత్రాలను పరిశీలించారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి అర్జీలను వేగవంతంగా విచారించి, చట్టపరంగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్, పీజీఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు తదితర పోలీసుఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓట్లను క్షుణ్ణంగా పరిశీలించండి మధుసూదన్ రెడ్డి



ఇంకొల్లు సింధూరదర్శిని: ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల ఫలితాలను బట్టి చూసి పార్టీ శ్రేణులు కృషి చేయవలసిన అవసరం ఉందని పర్చూన్ నియోజకవర్గం వైసిపి ఇన్చార్జి గాదె మధుసూదన్ రెడ్డి అన్నారు ఇంకొల్లు మండలం పావులూరు గ్రామంలో ఆయన స్వగృహం నందు సర్ పై అవగాహన సమావేశంలో నిర్వహించారు ఓట్లు క్షుణ్ణంగా పరిశీలించాలని నాయకులు కార్యకర్తలకు తెలియజేశారు ఈ సమావేశంలో ఆరు మండలాల కన్వీనర్లు నాయకులు పాల్గొన్నారు.

# ఆహారం గురించి భగవద్గీత ఏం చెబుతోంది?

సాత్విక ఆహార భావన వేదకాలం నాటిది కాదని చెప్పిన దేవదత్ పట్నాయక్

భగవద్గీత 17వ అధ్యాయం ద్వారానే ఈ వర్గీకరణకు ప్రాచుర్యం

సృష్టిలోని త్రిగుణాల సిద్ధాంతాన్ని ఆహారానికి అన్వయించిన గీత

ఈ ఆహార వర్గీకరణకు, చాతుర్వర్ణ వ్యవస్థకు సంబంధం ఉందని విశ్లేషణ

ఆహారం ద్వారా వ్యక్తి ప్రవర్తన, ఆధ్యాత్మికతను గీత ముడిపెట్టిందని వెల్లడి



ప్రస్తుతం యోగా, ఆయుర్వేదం, వెల్నెస్ సంస్కృతిలో విరివిగా ప్రాచుర్యంలో ఉన్న 'సాత్విక ఆహారం' అనే భావన వేదకాలం నాటిది కాదని, దీనిని భగవద్గీత ఆవిష్కరించి, ప్రాచుర్యంలోకి తెచ్చిందని ప్రముఖ పురాణాల విశ్లేషకుడు దేవదత్ పట్నాయక్ ఒక ఆసక్తికరమైన వాదనను ముందుంచారు. 'డెక్కన్ హెరాల్డ్' పత్రికలో రాసిన ఒక వ్యాసంలో ఆయన ఈ విశ్లేషణ చేశారు. ఆహారాన్ని సాత్విక, రాజస, తామస గుణాలుగా వర్గీకరించే పద్ధతి ప్రాచీన వేద గ్రంథాలలో ప్రముఖంగా కనిపించదని, భగవద్గీతలోని 17వ అధ్యాయంలోనే దీనిని స్పష్టంగా అభివృద్ధి చేశారని ఆయన పేర్కొన్నారు. సృష్టిలోని ప్రాథమిక గుణాలైన సత్వం (స్వచ్ఛత), రజస్సు (చలనం/ఆశ), తమస్సు (జడత్వం/అజ్ఞానం) అనే త్రిగుణాల సిద్ధాంతాన్ని భగవద్గీత తొలిసారిగా 'ఆహారం' (ఆహార్)కు అన్వయించిందని పట్నాయక్ వివరించారు. దీని ద్వారా వ్యక్తి తీసుకునే ఆహారానికి, అతని మానసిక స్థితికి, ప్రవర్తనకు, ఆధ్యాత్మిక స్థాయికి ప్రత్యక్ష సంబంధం ఉందని గీత స్పష్టం చేసిందని తెలిపారు. ఈ వర్గీకరణ ద్వారా ఆహారం కేవలం శరీర పోషణకే కాకుండా, ఆత్మ నియంత్రణకు, ధర్మబద్ధమైన జీవనానికి ఒక సాధనంగా మారింది.

**గీతలో ఆహార వర్గీకరణ ఇలా...**

భగవద్గీత 17వ అధ్యాయంలోని 8 నుంచి 10వ శ్లోకాల వరకు మూడు రకాల ఆహారాల గురించి విపులంగా వర్ణించారు. సాత్విక ఆహారం: రసవంతమైనవి, కొవ్వుతో కూడినవి, పుష్టినిచ్చేవి, హృదయానికి ఆనందాన్ని కలిగించేవి సాత్విక ఆహారాలు. ఇవి ఆయుష్షు, బలం, ఆరోగ్యం, సుఖం, సంతృప్తిని పెంపొందిస్తాయి. తాజా పండ్లు, కూరగాయలు, పాలు, నెయ్యి వంటివి దీని కిందకు వస్తాయి.

రాజస ఆహారం: చేదు, పులుపు, ఉప్పు, అతి వేడిగా, కారంగా, పొడిగా ఉండే ఆహారాలు రాజసికమైనవి. ఇవి దుఃఖం, వ్యాధి, అశాంతిని కలిగిస్తాయి. అతి మసాలాలు, ప్రేరేపిత పదార్థాలు ఈ కోవలోకి చెందుతాయి.

తామస ఆహారం: చల్లారిన, రుచిలేని, కుళ్ళిన, అపవిత్రమైన ఆహారాన్ని తామసికంగా పరిగణిస్తారు. నిల్వ ఉన్న పదార్థాలు, మాంసాహారం, ఉల్లి, వెల్లుల్లి వంటివి తామస గుణాన్ని పెంచి, వ్యక్తిలో జడత్వం, మందబుద్ధి, అజ్ఞానాన్ని పెంచుతాయి.

**వర్ణ వ్యవస్థతో సంబంధం**

ఈ ఆహారపు అలవాట్లను, గుణాలను గీత చాతుర్వర్ణ వ్యవస్థతో కూడా ముడిపెట్టిందని పట్నాయక్ తన విశ్లేషణలో తెలిపారు. ఇది పరోక్షంగా సామాజిక, ఆధ్యాత్మిక అంతరాలను బలపరిచేందుకు దోహదపడిందనేది ఆయన వాదన. ఈ విధంగా, భగవద్గీత ఆహారానికి ఒక నైతిక, ఆధ్యాత్మిక చట్రాన్ని అందించిందని పట్నాయక్ తన కథనంలో ముగించారు.

## కిడ్నీ మరణాల్లో తెలంగాణ టాప్..
## ఐసీఎంఆర్ నివేదికలో షాకింగ్ నిజాలు!

- కిడ్నీ వ్యాధుల మరణాల్లో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానం
- ఐసీఎంఆర్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనంలో వెల్లడి
- అదుపులేని మధుమేహమే ప్రధాన కారణమని గుర్తింపు
- ప్రతి లక్ష మంది జనాభాలో 19 మందికి పైగా మృత్యువాత
- వ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిపుణుల సూచన



హైదరాబాద్, సింధూరదర్శిని:తెలంగాణలో దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధుల కారణంగా సంభవిస్తున్న మరణాలు దేశంలోనే అత్యధికంగా ఉన్నాయని తాజా అధ్యయనం ఒకటి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కిడ్నీ వైఫల్యాల మరణాల రేటులో రాష్ట్రం అన్ని రాష్ట్రాలను మించి అగ్రస్థానంలో నిలవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) ప్రచురించే ప్రతిష్ఠాత్మక 'ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్'లో ఈ సమగ్ర పరిశోధనాత్మక వ్యాసం ప్రచురితమైంది. ఈ అధ్యయనం ప్రకారం తెలంగాణలో ప్రతి లక్ష మంది జనాభాకు సగటున 19.84 మంది కిడ్నీ సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నారు. ఇది జాతీయ సగటు కంటే చాలా రెట్లు ఎక్కువ కావడం గమనార్హం.

ఢిల్లీకి చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లివర్ అండ్ బిలియరీ సైన్సెస్ వైద్య నిపుణులు ఈ పరిశోధన చేపట్టారు. 1990 నుంచి 2023 వరకు 'గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్' గణాంకాలను ఆధారంగా చేసుకుని దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కిడ్నీ వ్యాధుల సరళిని, మరణాల రేటును లోతుగా విశ్లేషించారు. ఈ విశ్లేషణలో ప్రతి లక్ష మంది జనాభాలో 10,601 మంది దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నట్లు తేలింది. దేశంలోనే అతి తక్కువగా రాజస్థాన్‌లో ప్రతి లక్ష మందికి 6.71 మరణాలు నమోదవుతుండగా, తెలంగాణలో ఈ సంఖ్య గరిష్ఠంగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. వ్యాధి కారణంగా ప్రజలు ఆరోగ్యకరమైన జీవితకాలాన్ని కోల్పోవడంలో కూడా తెలంగాణ ముందు వరుసలో ఉన్నట్లు నివేదిక స్పష్టం చేసింది.

**మధుమేహమే ప్రధాన ముప్పు**

రాష్ట్రంలో కిడ్నీ వ్యాధులు ఇంతగా పెరిగిపోవడానికి ప్రధాన కారణం అదుపులో లేని మధుమేహమేనని పరిశోధకులు తేల్చిచెప్పారు. దేశవ్యాప్తంగా నమోదయ్యే కిడ్నీ కేసుల్లో షుగర్ వ్యాధి పాత్ర 18% నుంచి 24% మధ్యలో ఉండగా, తెలంగాణలో ఈ శాతం చాలా ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. మధుమేహాన్ని సకాలంలో గుర్తించకపోవడం, చికిత్స తీసుకుంటున్నా రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రణలో ఉంచుకోకపోవడం వంటి కారణాల వల్ల కిడ్నీలు వేగంగా దెబ్బతింటున్నాయని అధ్యయనం వివరించింది. ముఖ్యంగా పేద, దిగువ మధ్యతరగతి వర్గాల ప్రజలే ఈ వ్యాధికి ఎక్కువగా బలవుతున్నారని, వ్యాధి ప్రాథమిక దశలో ఎటువంటి లక్షణాలు కనిపించకపోవడం, సరైన అవగాహన లేకపోవడంతో సమస్య ముదిరిన తర్వాతే ఆసుపత్రులకు వస్తున్నారని పేర్కొంది.

**ప్రభుత్వానికి నిపుణుల సూచనలు**


ఈ భయంకరమైన పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పరిశోధకులు ప్రభుత్వానికి కొన్ని కీలక సూచనలు చేశారు. కిడ్నీ వ్యాధుల నివారణను ప్రభుత్వం ఒక ప్రాధాన్యతాంశంగా గుర్తించి, బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని సిఫార్సు చేశారు. మధుమేహం, అధిక రక్తపోటు ఉన్న రోగులందరికీ గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే ఉచితంగా క్రియాటినిన్, మూత్ర పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. తద్వారా వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి, తీవ్రతను తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, పేద రోగులకు ఉచిత డయాలసిస్, కిడ్నీ మార్పిడి సేవలను మరింత విస్తృతం చేసి, సులభంగా అందుబాటులోకి తీసుకురావాలని, ఇందుకోసం వైద్య మౌలిక వసతులను యుద్ధ ప్రాతిపదికన మెరుగుపరచాలని నిపుణులు స్పష్టం చేశారు.

# తాకితే సంగీత స్వరాలు... హంపి స్థూపాల మిస్టరీ వీడింది!

హంపీ సంగీత స్తంభాల వెనుక అద్భుత ఇంజినీరింగ్ రహస్యం - ఘనమైన గ్రానైట్ రాయితోనే సంగీత స్వరాలు వెలువడుతున్నాయని వెల్లడి

స్తంభాల పొడవు, మందం ఆధారంగా స్వరాల తీవ్రతలో మార్పులు - విజయనగర కాలంలో నృత్య ప్రదర్శనల కోసం నిర్మాణం

పరిరక్షణ చర్యల్లో భాగంగా స్తంభాలను తాకడంపై నిషేధం



కర్ణాటకలోని ప్రపంచ ప్రఖ్యాత హంపిలో ఉన్న 15వ శతాబ్దానికి చెందిన విఠల ఆలయం అనేక అద్భుతాలకు నెలవు. అందులో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది సంగీత స్తంభాల గురించి. గట్టి గ్రానైట్ రాళ్లతో నిర్మించిన ఈ స్తంభాలను మెల్లగా తాకినప్పుడు, అవి స్పష్టమైన సంగీత స్వరాలను ఎలా పలికిస్తాయనేది శతాబ్దాలుగా అంతుచిక్కని రహస్యం. అయితే, ఆధునిక శాస్త్రీయ విశ్లేషణలు ఈ పురాతన ధ్వని ఇంజనీరింగ్ అద్భుతం వెనుక ఉన్న రహస్యాన్ని ఛేదించాయి. విజయనగర సామ్రాజ్య కాలంలో నిర్మించిన ఈ ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందింది. ఇక్కడి మహామండపంలో ఉన్న ఒక్కో ప్రధాన స్తంభం చుట్టూ, అదే రాతి నుంచి చెక్కిన అనేక చిన్న స్తంభాలు ఉంటాయి. వీటిని సమిష్టిగా "సరిగమ స్తంభాలు" అని పిలుస్తారు. ఒకప్పుడు ఈ ప్రాంగణంలో నృత్యకారులు నాట్యం చేస్తుండగా, ఈ స్తంభాలను తాకుతూ లయకు అనుగుణంగా శబ్దాలు సృష్టించేవారని చరిత్రకారులు చెబుతారు. ఈ స్తంభాలు ప్రాచీన భారతీయ గ్రంథమైన 'నాట్య శాస్త్రం'లో పేర్కొన్న 'ఘన వాద్య' వర్గానికి చెందినవి. ఈ స్తంభాల నిర్మాణంపై ఎన్నో ఊహాగానాలు ఉండేవి. లోపల ఖాళీగా ఉంచడం వల్ల లేదా లోహపు కడ్డీలు అమర్చడం వల్ల శబ్దం వస్తుందని భావించేవారు. కానీ, కల్పక్కంలోని ఇందిరా గాంధీ అటామిక్ రీసెర్చ్ సెంటర్ మెటలర్జీ శాస్త్రవేత్తలు 2008లో చేసిన ఒక కీలక అధ్యయనం ఈ వాదనలను తోసిపుచ్చింది. వారు స్తంభాలకు ఎలాంటి హాని కలగకుండా అల్ట్రాసోనిక్ టెస్టింగ్, ఇంపాక్ట్-ఎకో వంటి నాన్-డిస్ట్రక్టివ్ పద్ధతులను ఉపయోగించి పరిశోధనలు చేశారు. ఈ పరిశోధనలో స్తంభాలు పూర్తిగా గట్టి గ్రానైట్‌తోనే నిర్మించబడ్డాయని స్పష్టమైంది. అత్యంత సాంద్రత కలిగిన ఈ గ్రానైట్ రాతిలో శబ్దం సెకనుకు 4,800 నుంచి 5,500 మీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. స్తంభం పొడవు, మందం, ఆకృతి ఆధారంగా అది వెలువరించే సంగీత స్వరం ఆధారపడి ఉంటుంది. పొట్టిగా, మందంగా ఉన్న స్తంభాలు హెచ్చు స్వరాలను, పొడవుగా, సన్నగా ఉన్నవి తక్కువ స్వరాలను ఉత్పత్తి చేస్తాయి. ట్యూనింగ్ ఫోర్క్ వలె ఇవి ప్రక్కలకు వంగడం ద్వారా కంపించి (Flexural vibrations), ప్రతిధ్వనిని సృష్టిస్తాయి. రాతిలోని మైక్రో క్రిస్టలైన్ నిర్మాణం ఈ కంపనాలను ఎక్కువసేపు నిలిపి ఉంచడంలో సహాయపడుతుంది. అయితే, కొన్ని స్తంభాలలో ఏర్పడిన పగుళ్ల కారణంగా వాటిలో శబ్ద వేగం తగ్గిపోయి, ప్రస్తుతం అవి శబ్దాలను ఉత్పత్తి చేయడం లేదు. ఈ అపురూప వారసత్వ సంపదను కాపాడేందుకు, విజయనగర పతనం తర్వాత దెబ్బతిన్న ఈ నిర్మాణాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు, ప్రస్తుతం సందర్శకులను ఈ స్తంభాలను తాకడానికి అనుమతించడం లేదు. పురావస్తు శాస్త్రం, ధ్వనిశాస్త్రం, మెటీరియల్ సైన్స్ వంటి అంశాలను మిళితం చేస్తూ 'ఇండియా టుడే' ప్రచురించిన ఒక కథనం ఈ శాస్త్రీయ వివరాలను సమగ్రంగా వెలుగులోకి తెచ్చింది. ఇది మన ప్రాచీన ఇంజనీర్ల అసాధారణ ప్రతిభకు నిలువుటద్దం పడుతోంది.

# కెనడా వెళ్లే భారతీయ విద్యార్థులకు షాక్..

మారిన ఇమ్మిగ్రేషన్ రూల్స్

మానిటోబా కీలక శాశ్వత నివాస మార్గం రద్దు

భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావం

చదువు కంటే ఉద్యోగ అనుభవానికి ప్రాధాన్యం

ఆరు నెలల పని అనుభవం కీలకం

కెనడా ఇమ్మిగ్రేషన్ నిబంధనలు కఠినతరం



కెనడాలో చదువుకుని అక్కడే శాశ్వత నివాసం పొందాలని భావించే వేలాది మంది అంతర్జాతీయ విద్యార్థులకు మానిటోబా ప్రావిన్స్ ఊహించని షాకిచ్చింది. చదువు పూర్తయ్యాక నేరుగా పర్మినెంట్ రెసిడెన్సీ (పీఆర్) పొందేందుకు ఉపయోగపడుతున్న కీలక ఇమ్మిగ్రేషన్ మార్గాన్ని రద్దు చేసింది. ఈ నిర్ణయం భారతీయ విద్యార్థులపై ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవల కెనడా ప్రభుత్వం విదేశీ విద్యార్థులు, తాత్కాలిక వలసదారుల విషయంలో నిబంధనలు కఠినతరం చేస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. మానిటోబా ప్రావిన్షియల్ నామినీ ప్రోగ్రామ్ (ఎంపీఎన్‌పీ) కింద అమల్లో ఉన్న 'కెరీర్ ఎంప్లాయ్‌మెంట్ పాత్‌వే' (సీఈపీ)ను వెంటనే అమల్లోకి వచ్చేలా రద్దు చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటివరకు మానిటోబాలో కనీసం ఏడాది పాటు చదివి, అర్హత కలిగిన ఉద్యోగం సంపాదిస్తే పీఆర్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేది. ముఖ్యంగా డిగ్రీ, డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులు ఈ మార్గాన్ని ఎక్కువగా వినియోగించుకునేవారు. ఇప్పుడు ఆ అవకాశం లేకపోవడంతో విద్యార్థులు ఇతర ఇమ్మిగ్రేషన్ మార్గాలను ఆశ్రయించాల్సి ఉంటుంది. ఇకపై చదువు మాత్రమే సరిపోదని, స్థానిక ఉద్యోగ అనుభవానికి ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని మానిటోబా స్పష్టం చేసింది. ప్రస్తుతం అమల్లో ఉన్న 'స్కిల్డ్ వర్కర్ ఇన్ మానిటోబా' ప్రోగ్రామ్ కింద కనీసం ఆరు నెలలు ఒకే యజమాని వద్ద పూర్తి స్థాయి ఉద్యోగం చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వనుంది. అంటే విద్యార్హతల కంటే ఉద్యోగ అనుభవం, స్థానిక కార్మిక మార్కెట్‌తో అనుసంధానం కీలకంగా మారనున్నాయి. భారతీయ విద్యార్థులకు ఈ నిర్ణయం ప్రత్యేకంగా ప్రభావం చూపే అవకాశం ఉంది. మానిటోబాలో చదువుతున్న విదేశీ విద్యార్థుల్లో భారతీయుల సంఖ్య గణనీయంగా ఉంది. తక్కువ జీవన వ్యయం, మంచి విద్యాసంస్థలు, సులభమైన పీఆర్ అవకాశాల కారణంగా చాలా మంది ఈ ప్రావిన్స్‌ను ఎంచుకుంటున్నారు. అయితే తాజా నిర్ణయంతో కెనడాలో స్థిరపడాలనుకునే విద్యార్థులు ఇకపై చదువుతో పాటు ఉద్యోగ అనుభవం సంపాదించడంపైనా దృష్టి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# భారత్ చేతిలో చిత్తుగా ఓడటానికి కారణం అదే: పాక్ కెప్టెన్ ఫాతిమా సనా

మహిళల టీ20 ప్రపంచకప్‌లో పాక్‌పై భారత్ ఘన విజయం

చిరకాల ప్రత్యర్థిని 64 పరుగుల భారీ తేడాతో మట్టికరిపించిన భారత్

బ్యాటింగ్, ఫీల్డింగ్ వైఫల్యాలే ఓటమికి కారణమన్న పాకిస్థాన్ కెప్టెన్





మహిళల టీ20 ప్రపంచకప్ 2026లో భారత జట్టు తన జర్నీని విజయంతో ఘనంగా ప్రారంభించింది. నిన్న ఎడ్జ్ బాస్టన్‌లో జరిగిన తమ తొలిమ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 64 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. భారత జట్టు చేతిలో ఘోర ఓటమిపై పాకిస్థాన్ కెప్టెన్ ఫాతిమా సనా మాట్లాడుతూ.. బ్యాటింగ్, ఫీల్డింగ్‌లో వైఫల్యాల కారణంగానే పరాజయం తప్పలేదని అన్నారు. అలాగే బౌలింగ్‌లో చివరి ఓవర్లలో ఎక్కువ పరుగులు సమర్పించుకోవడం దెబ్బతీసిందని తెలిపారు.

**ఓటమిపై పాక్ కెప్టెన్ ఫాతిమా సనా స్పందన**

మ్యాచ్ అనంతరం పాకిస్థాన్ కెప్టెన్ ఫాతిమా సనా తమ ఓటమికి గల కారణాలను విశ్లేషించారు. తమ బ్యాటింగ్ ప్రదర్శన తీవ్రంగా నిరాశపరిచిందని ఆమె అంగీకరించారు. "మా బ్యాటింగ్ చాలా నిరాశపరిచింది. టోర్నమెంట్‌లో ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంది. రాబోయే మ్యాచ్‌లలో తప్పకుండా పుంజుకోవాలి" అని అన్నారు. భారత ఇన్నింగ్స్ సమయంలో 15 ఓవర్ల వరకు తాము నియంత్రణలోనే ఉన్నప్పటికీ, చివరి ఓవర్లలో అదనపు పరుగులు ఇవ్వడంతో మ్యాచ్ చేజారిందని ఆమె తెలిపారు. "ఫీల్డింగ్‌లో చేసిన తప్పిదాలే మ్యాచ్ ఫలితాన్ని మార్చేశాయి. క్యాచ్‌లు మ్యాచ్‌లను గెలిపిస్తాయి. కానీ మేము కీలకమైన క్యాచ్‌లు వదిలేశాం. తదుపరి మ్యాచ్‌లో బౌలింగ్, ఫీల్డింగ్ రెండింటిలోనూ మెరుగుపడాల్సిన అవసరం ఉంది" అని ఫాతిమా సనా స్పష్టం చేశారు. ఈ విజయంతో ప్రపంచకప్‌లో భారత్ ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయగా, పాకిస్థాన్ తమ వైఫల్యాలను సరిదిద్దుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# టాలీవుడ్ కొత్త జంటకు రఘురామ విందు..

ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు విందుకు హాజరైన విజయ్, రష్మిక

విందు ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్న రఘురామ

సొంత గ్రామంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించిన విజయ్ దేవరకొండ



టాలీవుడ్ కొత్త జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న తాజాగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఇచ్చిన విందుకు హాజరైంది. రఘురామకృష్ణరాజు స్వయంగా విజయ్, రష్మికలను తమ కుటుంబ సభ్యులతో కలిసి డిన్నర్‌కు ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అనంతరం వారితో దిగిన ఫొటోలను ఆయన తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో పంచుకున్నారు. "ఈ సాయంత్రం ప్రముఖ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నలకు వారి కుటుంబ సభ్యులతో పాటు మా ఇంట్లో ఆతిథ్యం ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉంది. అద్భుతమైన వ్యక్తులతో సరదాగా మాట్లాడటం, వారితో గడిపిన సమయం మరపురానిది" అంటూ ఆయన ట్వీట్ చేశారు. రఘురామ ట్వీట్‌కు రష్మిక కూడా స్పందిస్తూ.. "మాకు ఆతిథ్యం ఇచ్చినందుకు ధన్యవాదాలు సర్, ఇది ఒక అద్భుతమైన సాయంత్రం" అని బదులిచ్చారు. ఈ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు విజయ్ దేవరకొండ తన సేవాగుణాన్ని చాటుకున్నారు. తన సొంత జిల్లా అయిన నాగర్ కర్నూలు జిల్లాలోని బల్మూర్ మండలం తుమ్మనపేటలో 'ది విజయ్ దేవరకొండ ఫౌండేషన్' తరఫున విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి విజయ్ దేవరకొండ, రష్మిక జంటగా హాజరుకావడం విశేషం. వీరితో పాటు స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని 45 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబరిచిన 181 మంది విద్యార్థులకు వారు చెక్కులను అందజేశారు. ఫస్ట్ ర్యాంకు సాధించిన వారికి రూ. 10,000, సెకండ్ ర్యాంకు సాధించిన వారికి రూ. 5,000 చొప్పున ఆర్థిక సాయం అందించారు.

ఒకవైపు రాజకీయ ప్రముఖులతో విందు, మరోవైపు సొంత ఊరిలో సేవా కార్యక్రమం.. ఇలా రెండు భిన్నమైన సందర్భాల్లోనూ విజయ్, రష్మిక జంటగా కనిపించడం ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

# మే నెలలో మోతెక్కిన వాహన అమ్మకాలు.. అన్ని విభాగాల్లోనూ ఆల్ టైమ్ రికార్డ్!

భారత ఆటోమొబైల్ రంగంలో మే నెలలో రికార్డు స్థాయి అమ్మకాలు - ప్యాసింజర్ వాహనాలు, టూవీలర్లు, త్రీవీలర్ల విభాగాల్లో ఆల్ టైమ్ హై

గతేడాదితో పోలిస్తే ప్యాసింజర్ వాహనాల విక్రయాలు 27.3 శాతం వృద్ధి

గ్రామీణ డిమాండ్, తగ్గిన జీఎస్టీ, సులభ ఫైనాన్స్ వృద్ధికి కారణమని వెల్లడి - టూవీలర్ విభాగంలో స్కూటర్ల అమ్మకాలు భారీగా పెరుగుదల



భారత ఆటోమొబైల్ రంగం మే నెలలో సరికొత్త చరిత్ర సృష్టించింది. ప్యాసింజర్ వాహనాలు, టూవీలర్లు, త్రీవీలర్ల విభాగాల్లో ఎన్నడూ లేనంతగా అత్యధిక అమ్మకాలను నమోదు చేసి ఆల్ టైమ్ రికార్డును నెలకొల్పింది. ఈ మేరకు సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ (ఎస్ఐఏఎం) నేడు గణాంకాలను విడుదల చేసింది. ఈ గణాంకాల ప్రకారం అన్ని ప్రధాన వాహన విభాగాలు మే నెలలో తమ అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచాయి.

మే నెలలో దేశీయ ప్యాసింజర్ వాహనాల (పీవీ) అమ్మకాలు రికార్డు స్థాయిలో 4,38,854 యూనిట్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో అమ్ముడైన 3,44,656 యూనిట్లతో పోలిస్తే ఇది 27.3 శాతం అధికం. స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్స్ (ఎస్‌యూవీ)కు కొనసాగుతున్న డిమాండ్, ఎంట్రీ-లెవల్ కార్ల విభాగం పుంజుకోవడం, మెరుగైన కొనుగోలు శక్తి ఈ వృద్ధికి దోహదపడ్డాయి.

టూవీలర్ల విభాగం కూడా మే నెలలో తన అత్యుత్తమ పనితీరును కనబరిచింది. మొత్తం 19,02,209 యూనిట్ల అమ్మకాలతో 14.8 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇందులో స్కూటర్ల అమ్మకాలు 27.4 శాతం పెరిగి 7,39,667 యూనిట్లకు చేరగా, మోటార్‌సైకిళ్ల అమ్మకాలు 7.2 శాతం వృద్ధితో 11,13,973 యూనిట్లుగా నమోదయ్యాయి. అలాగే, మోపెడ్ల అమ్మకాలు కూడా 30.3 శాతం పెరిగాయి.

త్రీవీలర్ల అమ్మకాలు సైతం జోరు చూపించాయి. గతేడాది మే నెలలో 53,942 యూనిట్లు అమ్ముడుపోగా, ఈసారి 31.1 శాతం వృద్ధితో 70,720 యూనిట్లకు చేరాయి. ఇందులో ప్యాసింజర్ క్యారియర్లు 30 శాతం, గూడ్స్ క్యారియర్లు 35.3 శాతం చొప్పున వృద్ధి సాధించాయి. ఎలక్ట్రిక్ త్రీవీలర్ విభాగంలోనూ మంచి వృద్ధి కనిపించింది.

ఈ రికార్డు స్థాయి అమ్మకాలపై సియామ్ డైరెక్టర్ జనరల్ రాజేశ్ మెనన్ స్పందిస్తూ.. "గతేడాది మే నెలతో పోల్చితే తక్కువ బేస్ ఉండటం, జీఎస్టీ రేట్లు తగ్గడం, సులభమైన ఫైనాన్సింగ్ ఎంపికలు అందుబాటులో ఉండటం వంటివి ఈ వృద్ధికి ప్రధాన కారణాలు" అని వివరించారు. మరోవైపు ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ (ఎఫ్ఏడీఏ) కూడా రిటైల్ అమ్మకాలు తొలిసారిగా 4 లక్షల మార్కును దాటాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ బలంగా ఉందని వెల్లడించింది. ఇది భారత ఆటోమొబైల్ మార్కెట్ పటిష్ఠంగా ఉందని సూచిస్తోంది.



# మామిడి పండ్లపై పురుగుమందుల భయమా? ఇలా శుభ్రం చేయండి!

మామిడి పండ్లపై పురుగుమందుల అవశేషాల తొలగింపునకు చిట్కాలు

బేకింగ్ సోడా, వెనిగర్, ఉప్పు నీటితో శుభ్రపరిచే సులభమైన పద్ధతులు

నీటిలో 15 నిమిషాలు నానబెట్టి కడగడం ద్వారా రసాయనాలు దూరం

తొక్క తినకపోయినా పండును కడగడం ఆరోగ్యానికి తప్పనిసరి

వేసవి వచ్చిందంటే చాలు, మామిడి పండ్ల రుచిని ఆస్వాదించని వారుండరు. అయితే, మార్కెట్ నుంచి తెచ్చిన పండ్లను నేరుగా తినడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. వాటి తొక్కలపై ఉండే పురుగుమందుల అవశేషాలు, మురికి, మైనం వంటివి శరీరంలోకి చేరే ప్రమాదం ఉంది. ఇంట్లోనే అందుబాటులో ఉండే కొన్ని వస్తువులతో మామిడి పండ్లను సులభంగా, సహజంగా శుభ్రం చేసుకోవచ్చు.

**శుభ్రపరిచే సులభమైన పద్ధతులు**

ముందుగా పండ్లపై ఉన్న స్టిక్కర్లను తీసేసి, పంపు కింద పెట్టి చేతులతో బాగా రుద్దుతూ కడగాలి. దీనివల్ల పైనున్న మురికి, మరకలు తొలగిపోతాయి. ఆ తర్వాత ఈ కింది పద్ధతుల్లో ఏదో ఒకటి పాటించడం ఉత్తమం.

**బేకింగ్ సోడా:** ఒక లీటరు నీటిలో ఒకటి లేదా రెండు టీస్పూన్ల బేకింగ్ సోడా వేసి బాగా కలపాలి. ఈ నీటిలో మామిడి పండ్లను కనీసం 15 నిమిషాల పాటు నానబెట్టాలి. బేకింగ్ సోడా పురుగుమందుల అవశేషాలను విచ్ఛిన్నం చేయడంలో సమర్థంగా పనిచేస్తుంది. ఆ తర్వాత మంచి నీటితో మరోసారి కడగాలి.

**వైట్ వెనిగర్:** ఒక వంతు వైట్ వెనిగర్‌కు తొమ్మిది పాళ్ల నీటిని కలిపి ఒక ద్రావణాన్ని తయారు చేసుకోవాలి. ఇందులో మామిడి పండ్లను 10 నుంచి 15 నిమిషాల పాటు ఉంచి, ఆపై ఒక్కొక్కటిగా తీసి శుభ్రంగా కడగాలి. అయితే, బేకింగ్ సోడా, వెనిగర్‌ను కలిపి ఉపయోగించకూడదు.

**ఉప్పు నీరు:** గోరువెచ్చని ఉప్పు నీటిలో మామిడి పండ్లను 15 నుంచి 20 నిమిషాల పాటు నానబెట్టి, ఆ తర్వాత పూర్తిగా కడిగేయడం కూడా మంచి పద్ధతి.

చాలామంది తొక్క తినం కదా అని పండ్లను కడగకుండానే కోస్తుంటారు. ఇది పొరపాటు. కడగని పండును కోసినప్పుడు తొక్కపై ఉన్న రసాయనాలు, బ్యాక్టీరియా కత్తి ద్వారా పండు గుజ్జులోకి చేరతాయి. ఆర్గానిక్ పండ్లయినా సరే, వాటిపై ఉండే దుమ్ము, ధూళిని తొలగించడానికి కడగడం తప్పనిసరి. ఈ చిన్న జాగ్రత్తలు తీసుకుంటే దీర్ఘకాలంలో జీర్ణాశయ సమస్యలు, ఇతర అనారోగ్యాల నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చు.

# హర్మూజ్ తెరుచుకుంది.. పెట్రోల్, డీజిల్ రేట్లు తగ్గుతాయా?

అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం

అంతర్జాతీయ మార్కెట్లో దిగొచ్చిన చమురు ధరలు

అయినా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం లేదు

గతంలో వచ్చిన నష్టాలను భర్తీ చేసుకోసమేనని నిపుణులు విశ్లేషణ

ఎల్‌పీజీ విషయంలోనూ ఇదే పరిస్థితి



ఇరాన్, అమెరికా మధ్య శాంతి ఒప్పందం కుదిరింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టాయి. ఒప్పందంలో భాగంగా హర్మూజ్ జలసంధిని తెరవనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఈ పరిణామాల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు గణనీయంగా దిగొచ్చాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ ధరలు తగ్గుతాయా అనే చర్చ మొదలైంది. ముడి చమురు ధరలు తగ్గినంత మాత్రాన దేశంలో వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గవని నిపుణులు చెబుతున్నారు. చమురు మార్కెటింగ్ సంస్థలు గతంలో వచ్చిన నష్టాలను భర్తీ చేసుకునే ప్రక్రియలో ఉన్నాయి. అందువల్ల అంతర్జాతీయ మార్కెట్లో ధరలు కొంతకాలం స్థిరంగా తక్కువ స్థాయిలో కొనసాగితేనే వినియోగదారులకు ప్రయోజనం కనిపించే అవకాశం ఉంది. నిపుణుల అంచనా ప్రకారం ఒకవేళ ధరలు తగ్గించినా లీటర్‌కు రూ.2 నుంచి రూ.4 వరకు మాత్రమే దిగొచ్చే అవకాశముంది. ఎల్‌పీజీ సిలిండర్ ధరల విషయంలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం కొన్ని వర్గాలకు సబ్సిడీలు అందిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో గ్యాస్, చమురు ధరలు మరింత తగ్గితే ప్రభుత్వంపై సబ్సిడీ భారం తగ్గుతుంది. అప్పుడు ధరల విషయంలో కొంత ఉపశమనం కలిగించే అవకాశం ఉన్నప్పటికీ, అది అందరికీ ఒకేలా వర్తిస్తుందని చెప్పలేం. అయితే హర్మూజ్ జలసంధి తిరిగి తెరుచుకోవడం భారత్‌కు మాత్రం సానుకూల పరిణామమే. ఎందుకంటే దేశం అవసరమైన చమురులో 85 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. చమురు ధరలు నియంత్రణలో ఉంటే దిగుమతి వ్యయం తగ్గడంతో పాటు ద్రవ్యోల్బణంపై కూడా ఒత్తిడి తగ్గుతుంది. దీంతో దేశ ఆర్థిక వ్యవస్థకు ఊరట లభించే అవకాశం ఉంది.

# సినిమా న్యూస్

## ‘రాఖ్’ (అమెజాన్ ప్రైమ్) సిరీస్ రివ్యూ!

గతంలో అమెజాన్ ప్రైమ్ లో వచ్చిన ‘ పాతాళ్ లోక్’ సిరీస్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సీజన్ వన్ కి దర్శకత్వం వహించిన ప్రోసిత్ రాయ్, తాజాగా ‘రాఖ్’ సిరీస్ ను అందించాడు. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ జోనర్లో రూపొందిన సిరీస్ ఇది. సీజన్ వన్ గా 8 ఎపిసోడ్స్ ను వదిలారు. హిందీలో రూపొందిన ఈ సిరీస్, ఈ నెల 12వ తేదీ నుంచి అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ అవుతోంది. అలీ ఫజల్ ప్రధానమైన పాత్రను పోషించిన ఈ సిరీస్, తెలుగుతో పాటు ఇతర భాషల్లోను అందుబాటులో ఉంది.

ఢిల్లీ నగరంలో కర్నల్ అశోక్ (ఆమీర్ బషీర్) ఫ్యామిలీ నివసిస్తుంటుంది. భార్య మోనా (సోనాల్ బెంద్రే) టీనేజ్ లోకి అడుగుపెట్టిన సుమన్ (దివ్య శర్మ) సోహెల్ (వివాన్ శర్మ) ఇదే అతని కుటుంబం. పాప సుమన్ .. బాబు సోహెల్ ఇద్దరూ చదువుతున్న స్కూల్ లోనే మోనా టీచర్ గా పనిచేస్తుంటుంది. సుమన్ ఆల్ ఇండియా రేడియోలో తరచూ పాటలు పాడుతూ ఉంటుంది. అలాగే ఒక రోజున తమ్ముడు సోహెల్ తో కలిసి ఆమె పాటలు పాడటానికి వెళుతుంది. కానీ ఆ తరువాత ఇద్దరు పిల్లలూ తిరిగిరారు.

మిస్సింగ్ కేసును నమోదు చేసిన పోలీసులు రంగంలోకి దిగుతారు. ఈ కేసును సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలనే పట్టుదలతో ఎస్ ఐ జయప్రకాశ్ (అలీఫజల్) ఉంటాడు. సిటీకి దూరంగా ఉన్న నిర్మానుష్య ప్రదేశంలో పిల్లలిద్దరి డెడ్ బాడీలు లభిస్తాయి. అత్యంత కృరంగా వాళ్లపై దాడి చేసిన తీరు, ఢిల్లీ నగరాన్ని భయపెడుతుంది. ఓ ప్రముఖ దిన పత్రికలో రిపోర్టర్ గా పనిచేస్తున్న ‘నిసార్’ కూడా ఆధారాలు సేకరించే పనిలో పడుతుంది.

జయప్రకాశ్ ఇన్వెస్టిగేషన్ ముందుకు వెళుతున్నా కొద్దీ, తెరపైకి వచ్చిన రజ్జో (రమణ్ దీప్ యాదవ్) బాబు (ఆకాశ్ మఖిజా) అనే వారి పేర్లు పెద్దవవుతూ ఉంటాయి. ముంబైలో చిల్లర దొంగతనాలు చేస్తూ ఉండే ఈ ఇద్దరే, జరిగిన హత్యలకు కారకులనే అనుమానాలు బలపడుతూ ఉంటాయి. దాంతో వాళ్లను పట్టుకోవడానికి జయప్రకాశ్ రంగంలోకి దిగుతాడు. ఈ ప్రయత్నంలో ఆయనకి ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయి? వాటిని ఆయన ఎలా అధిగమిస్తాడు? అనేదే కథ.


1978లో ఢిల్లీలో జరిగిన ఒక యథార్థ సంఘటన ఆధారంగా రూపొందించిన సిరీస్ ఇది. ఇటు ఢిల్లీ .. అటు ముంబై నగరాల నేపథ్యంలో ఈ కథ మొదలవుతుంది. ఢిల్లీలో జరిగిన ఇద్దరు టీనేజర్స్ హత్యలకీ .. ముంబైలో చిల్లర దొంగతనాలకు పాల్పడే ఇద్దరు దుర్మార్గులు ఎలా కారకులయ్యారు? అనే అంశం చుట్టూ ఈ కథ నడుస్తుంది. అనేక చిక్కుముడులతో కూడుకున్న ఈ కేసును పోలీస్ ఆఫీసర్ జయప్రకాశ్ ఎలా ఛేదిస్తాడు? అనేది ఉత్కంఠను రేకెత్తించే అంశం.

ఈ కథ విన్నప్పుడు, హత్యలు .. దొంగతనాలు .. ఇన్వెస్టిగేషన్‌తో కూడుకున్న కథలు గతంలో చాలానే వచ్చాయి గదా .. ఇందులో కొత్తేముంది? అనిపించడం సహజం. కానీ ఈ సిరీస్ ఫస్టు ఎపిసోడ్ చూసిన తరువాత ఇక చివరి ఎపిసోడ్ చూసేవరకూ వదిలిపెట్టరు. గతంలో ఈ తరహా కథలు వచ్చినప్పటికీ, దర్శకుడు స్క్రీన్ ప్లేతో మేజిక్ చేశాడని చెప్పాలి. ఆ స్క్రీన్ ప్లేనే ఆడియన్స్ ను మొదటి ఎపిసోడ్ నుంచి 8వ ఎపిసోడ్ వరకూ కదలనీయకుండా చేస్తుంది.

ఒక వైపున తాము బిందాస్ గా గడపడం కోసం ఏం చేయడానికైనా తెగించే ఇద్దరు దొంగలు. మరో వైపున ఆర్మీ ఫ్యామిలీలో పద్ధతిగా పెరిగిన ఇద్దరు అక్కా తమ్ముళ్లు. ఒక పోలీస్ ఆఫీసర్ గా తానేమిటనేది నిరూపించుకోవాలనే పట్టుదలతో ఉన్న జయప్రకాశ్. ఈ మూడు వైపుల నుంచి కథ పరిగెడుతూ ఉంటుంది. మూడు వైపుల నుంచి పడుతున్న సన్నివేశాలు చాలా ఆసక్తికరంగా ఉంటాయి. నెక్స్ట్ ఏం జరుగుతుందో అనే ఒక కుతూహలం ఆడియన్స్ మనసులో ఆందోళన కలిగించడం మొదలుపెడుతుంది.

టీనేజర్స్‌కి సంబంధించిన సన్నివేశాలు మనలను కలవరపాటుకు గురిచేస్తాయి. హంతకులకు సంబంధించిన ట్రాక్ ఆడియన్స్ ను కచ్చితంగా టెన్షన్ కి గురిచేస్తుంది. ఇక ఈ కేసు విషయంలో తనకి ఎదురవుతున్న ఆటంకాలను దాటుకుంటూ పోలీస్ ఆఫీసర్ ముందుకు వెళ్లిన తీరు ఆ పాత్ర పట్ల అభిమానాన్ని పెంచుతుంది. ఈ మూడు ట్రాకులలో ఎక్కడా కూడా అనవసరమైన సన్నివేశమనేది కనిపించదు. ప్రతి సన్నివేశం మన కళ్లముందు జరుగుతున్నట్టుగా ఉంటుంది.

నిజానికి ఇది 1978లో జరిగే కథ అయినప్పటికీ, ఆ కాలాన్ని మరిచిపోయి కళ్లప్పగించి చూసేలా చేసే సిరీస్ ఇది. ఒక కుటుంబమనేది లేకుండా .. ఒక అడ్రెస్ అనేది లేకుండా .. ఈజీ మనీకి అలవాటు పడిపోయిన నేర స్వభావం కలిగిన వ్య క్తు లం



సమాజానికి ఎంతటి ప్రమాదకరమనేది ఈ సిరీస్ చూస్తే అర్థమవుతుంది. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా మూల్యం చెల్లించక తప్పదనే సందేశాన్ని ఈ సిరీస్ ఇస్తుంది.

మొదటి ఎపిసోడ్ నుంచి చివరి ఎపిసోడ్ వరకూ కథ చాలా ఉత్కంఠభరితంగా సాగుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే రిమోట్ పక్కన పెట్టేస్తారు. 7 .. 8 ఎపిసోడ్స్ మరింత టెన్షన్ పెట్టేస్తాయి. ప్రధానమైన పాత్రలను పోషించిన ఆర్టిస్టులంతా తమ పాత్రలలో ఇమిడిపోయారంటేనే కరెక్టుగా ఉంటుంది. హంతకులలో ‘బాబు’ పాత్రను పోషించిన నటుడు, ఆ పాత్రలో జీవిస్తూ ఆడియన్స్ ను భయపెట్టాడనే చెప్పాలి. ఒక రకంగా చెప్పాలంటే సైకో కిల్లర్స్ నటనే ఈ సిరీస్ కి హైలైట్.

ఫొటోగ్రఫీ ఈ సినిమాకి ప్రధానమైన బలం అని చెప్పాలి. నైట్ ఎఫెక్ట్ సీన్స్ .. రెయిన్ ఎఫెక్ట్ సీన్స్ ఆవిష్కరణ బాగుంది. ఆ తరువాత స్థానంలో నేపథ్య సంగీతం నిలుస్తుంది. సన్నివేశాలలో నుంచి ఆడియన్స్ ఎక్కడా జారిపోకుండా చేస్తుంది. ఎడిటింగ్ ఫరవాలేదు.

ఈ తరహా కథలు గతంలో చాలానే వచ్చినప్పటికీ, స్క్రీన్ ప్లే పరంగా ఈ సిరీస్ మెప్పిస్తుంది. సన్నివేశాలు చాలా సహజంగా అనిపిస్తూ, మన కళ్లముందు జరుగుతున్నాయనేమో అనేంత ఫీల్ ను కలిగిస్తాయి. పాత్రలను .. ఆ పాత్రల స్వరూప స్వభావాలను డిజైన్ చేసిన తీరు ఎమోషనల్ గా కనెక్ట్ చేస్తాయి. ఈ మధ్య కాలంలో వచ్చిన బెస్ట్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ గా ఈ సిరీస్ ను గురించి చెప్పుకోవచ్చు.

**సినిమా వివరాలు**

సినిమా పేరు: రాఖ్
విడుదల తేదీ: 2026-06-12
తారాగణం: అలీ ఫజల్, ఆకాష్ మఖిజా, రమణదీప్ యాదవ్, దివ్య శర్మ, వివాన్ శర్మ, సోనాలి బింద్రే
దర్శకుడు: ప్రోసిత్ రాయ్
సంగీతం:
బ్యానర్: ఎండెమోల్ షైన్ ఇండియా
సమీక్ష: పెద్దింటి
రాఖ్ రేటింగ్: 5కి 3.00

## ‘పెద్ది’ నిర్మాత లెక్కలు.. మరి ఇంకెంత రాబట్టాలి?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రూపొందిన పెద్ది సినిమా సక్సెస్ తో బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న వేళ.. ఆ మూవీ బడ్జెట్, వసూళ్లు, రెమ్యూనరేషన్లపై కొత్త చర్చ మొదలైంది. ముఖ్యంగా రూ.350 కోట్ల భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఆ చిత్రం నిజంగా ఎంత రాబడితే పూర్తి స్థాయి సక్సెస్ గా నిలుస్తుందనే అంశం ఆసక్తికరంగా మారింది. విజయవాడలో నిర్వహించిన పెద్ది మూవీ సక్సెస్ మీట్ లో రీసెంట్ గా ప్రొడ్యూసర్ వెంకట సతీశ్ కిలారు సినిమాకు సంబంధించిన పలు కీలక విషయాలను షేర్ చేసుకున్నారు. ఇండస్ట్రీలో భారీ బడ్జెట్ సినిమాలపై జరుగుతున్న విమర్శలకు ఆయన సమాధానం ఇచ్చారు. సినిమా బడ్జెట్ లో ఎక్కువ భాగం హీరోలు, దర్శకుల రెమ్యూనరేషన్లకే వెళుందనే ప్రచారాన్ని ఆయన ఖండించారు. రూ.350 కోట్ల మొత్తం బడ్జెట్‌లో దాదాపు 60 శాతం అంటే సుమారు రూ.210 కోట్లు సినిమా నిర్మాణానికే ఖర్చు చేసినట్లు చెప్పారు. భారీ సెట్లు, విజువల్



గ్రాండియర్, లొకేషన్స్, మేకింగ్ క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడలేదన్నారు. మిగిలిన 40 శాతం అంటే దాదాపు రూ.140 కోట్లు మాత్రమే క్యాస్టింగ్, దర్శకుడు, టెక్నీషియన్స్ రెమ్యూనరేషన్లకు కేటాయించినట్లు వివరించారు. “రెమ్యూనరేషన్ల వల్ల బడ్జెట్లు పెరుగుతున్నాయని అనడం పూర్తిగా తప్పు. మంచి కథను వరల్డ్ రేంజ్‌లో ప్రజల ముందుకు తీసుకెళ్లాలంటే ఆ స్థాయిలో పెట్టుబడి పెట్టాల్సిందే. తెలుగు సినిమాను పాన్ ఇండియా నుంచి పాన్ వరల్డ్ స్థాయికి తీసుకెళ్లాలన్నదే మా లక్ష్యం” అని నిర్మాత స్పష్టం చేశారు. అయితే రూ.350 కోట్ల బడ్జెట్ అంటే సినిమా అంతే మొత్తం థియేటర్ల నుంచి వసూలు చేయాలనే లెక్క కాదు. థియేట్రికల్ విడుదలకు ముందే ఓటీటీ, శాటిలైట్, ఆడియో వంటి నాన్-థియేట్రికల్ హక్కుల ద్వారా నిర్మాతలకు రికవరీ జరుగుతుంది. అందుకే సినిమా విజయాన్ని నిర్ణయించేది ప్రధానంగా థియేట్రికల్ బిజినెస్ ఆధారంగా ఉంటుంది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, పెద్ది ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ హక్కులు సుమారు రూ.218.50 కోట్లకు విక్రయించినట్లు తెలుస్తోంది. అంటే డిస్ట్రిబ్యూటర్లు నష్టపోకుండా ఉండాలంటే దాదాపు రూ.220 కోట్ల షేర్ వసూళ్లు రావాలి. సాధారణంగా ఆ రేంజ్ షేర్ రావాలంటే సుమారు రూ.400 కోట్ల గ్రాస్ కలెక్షన్లు అవసరమవుతాయి. ఇప్పటికే పెద్ది 11 రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా రూ.393 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఆదివారం ఒక్కరోజే రూ.15 కోట్ల గ్రాస్ రాబట్టిన ఆ సినిమా.. మరో ఒకటి లేదా రెండు రోజుల్లో ప్రతిష్ఠాత్మక రూ.400 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే జరిగితే థియేట్రికల్ పరంగా ఆ సినిమా క్లీన్ హిట్ నుంచి బ్లాక్ బస్టర్ వైపు వెళ్తున్నట్లే అవుతుంది. అయితే నిర్మాత సతీష్ కిలారు మాత్రం తెలుగు రాష్ట్రాల్లో పెద్ది సినిమా దూసుకుపోతుందని చెప్పారు. కానీ ఓవర్సీస్ లో అనుకున్న రేంజ్ లో వసూళ్లు రాలేదని తెలిపారు. అంతే కాదు.. నార్త్ లో పెద్ది మాత్రం ఆడియన్స్ పట్టుకోవాల్సిన సినిమానే అని, కానీ అలా జరగలేదని ఓపెన్ గానే మాట్లాడారు.

## RRR, బాహుబలి, రావ్ బహదూర్.. వెంకటేష్ మహా ఆ స్థాయిలో తీశాడా?

పర్ఫెక్ట్ సినిమా లవర్స్ కు ఎక్కువగా నచ్చే సినిమాల్లో కేరాఫ్ కంచెరపాలెం టాప్ లిస్టులో ఉంటుంది. అయితే ఆ దర్శకుడిని వస్తున్న నెక్స్ట్ మూవీ రావ్ బహదూర్. టాలీవుడ్ యాక్టర్ సత్యదేవ్ హీరోగా నటించిన ఈ సినిమా సైకలాజికల్ డ్రామాగా ఉండనుంది. ఇక గతంలో KGF లాంటి కమర్షియల్ సినిమాల గురించి వెంకటేష్ చేసిన కామెంట్స్ కాంట్రవర్సీ అయిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు సత్యదేవ్ చేసిన కామెంట్స్ మళ్ళీ అదే రేంజ్ లో హాట్ టాపిక్ గా వైరల్ అయ్యేలా ఉన్నాయి. టీజర్ లాంచ్ ఈవెంట్ లో టీజర్ లోని విజువల్స్ తో పాటు స్టేజ్ మీద సత్యదేవ్ మాట్లాడిన మాటలు ఓ వర్గం వారికి షాక్ ఇచ్చేలా ఉన్నాయి. ఈ ఈవెంట్ లో సత్యదేవ్ తన సినిమాపై ఉన్న నమ్మకంతో ఏకంగా



బాహుబలి, ఆర్ఆర్ఆర్ లాంటి గ్లోబల్ హిట్స్ తో రావ్ బహదూర్ ను పోల్చాడు. భవిష్యత్తులో మన తెలుగు సినిమా గొప్పదనం గురించి మాట్లాడుకుంటే.. ఆ రెండు క్రేజీ సినిమాల పక్కన రావ్ బహదూర్ పేరు కూడా కచ్చితంగా ఉంటుందని స్టేట్మెంట్ ఇచ్చాడు. జనరల్ గా ఇలాంటి పెద్ద పోలికలు తెచ్చినప్పుడు సోషల్ మీడియాలో ట్రోల్స్ గట్టిగానే పడతాయి. కానీ సత్యదేవ్ లాంటి కంటెంట్ నమ్ముకునే హీరో ఈ మాట చెప్పడంతో అసలు దీని వెనుక లాజిక్ ఏంటని ఫ్యాన్స్ ఆలోచిస్తున్నారు. ఆయన ఈ పోలికను బాక్సాఫీస్ కలెక్షన్స్ యాంగిల్ లో చెప్పలేదని, కేవలం మేకింగ్ స్టాండర్డ్స్ పరంగానే ఈ కామెంట్స్ చేశాడని ఇండస్ట్రీలో ఒక టాక్ నడుస్తోంది. రాజమౌళి తెరకెక్కించిన ఇండస్ట్రీ హిట్స్ పేర్లను వాడటం ద్వారా సత్యదేవ్ ఈ సినిమాపై జనాల్లో ఒక బజ్ తీసుకువచ్చే ప్రయత్నం చేశాడు. కమర్షియల్ హంగులు, మాస్ ఫైట్లు లేకపోయినా.. ఒక డిఫరెంట్ కాన్సెప్ట్ తో ఇంటర్నేషనల్ లెవెల్ కు తగ్గట్లుగా వెంకటేష్ మహా ఈ చిత్రాన్ని ఎలా మలిచాడో చెప్పడానికే ఆయన అలా మాట్లాడి ఉంటాడని చాలామంది ఫీల్ అవుతున్నారు. సత్యదేవ్ చేసిన ఈ కామెంట్స్ పై ఆడియన్స్ నుంచి రకరకాల రియాక్షన్స్ వస్తున్నాయి. సినిమా రిలీజ్ కు ముందే అంత పెద్ద ఎపిక్ సినిమాలతో పోల్చుకోవడం కొంచెం ఓవర్ కాన్ఫిడెన్స్ ఏమో అని కొందరు అంటున్నారు. ఇంకొందరు మాత్రం కంటెంట్ పై ఆ టీమ్ కు ఉన్న నమ్మకానికి ఇది ప్రూఫ్ అని, క్వాలిటీ నిజంగా అంత బాగుంటే ఆ రెస్పెక్ట్ దక్కుతుందని సపోర్ట్ చేస్తున్నారు.

Printed by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Published by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Owned by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Printed at:SINDHURA DARSINI PUBLICATION, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Editor: KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Email:SINDHURADARSINI.2023@Gmail.com, Cell:7569677170,RNI/APTEL/2023/87662